


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 138 | కర్నూలు | శనివారం జూన్ 14, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# అహ్మదాబాద్ చేరుకున్న ప్రధాని

### ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ
### ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
### ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
### ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
### ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



అహ్మదాబాద్,జూన్13( : అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్క వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

# తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

### అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి
### వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక



విజయవాడ,జూన్13: తల్లికి వందనంలో రూ.13వేలు ఇచ్చి రూ.2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ.2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంత మంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు. రాష్ట్రం లోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్- వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక పక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు.

# కొమ్మినేనికి బెయిల్..చంద్రబాబుకు చెంపపెట్టు

### మహిళల ముసుగుతో సాక్షి కార్యాలయాలపై దాడులు
### వైకాపా అధినేత జగన్ ఘాటు వ్యాఖ్యలు



అమరావతి,జూన్13( నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న..ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు సుప్రీం కోర్టు గట్టిగా బుద్ధి చెప్పిందని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు కెఎస్ఆర్ ను వెంటనే విడుదల చేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు వంటిది అన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు..తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. , సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు- కావు'అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

### నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని
### దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు
### అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని
### మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్టణం,జూన్13 : చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్ళు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు- వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమీషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు- ఎక్కే పరిస్థితి ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు..

# తుతు మంత్రంగా తల్లికి వందనం పథకం నిధులు,

### చేసేది గోరంత చెప్పేది కొండంత అన్నట్టుగా ఉందంటున్న
### కూటమి ప్రభుత్వంపై మహిళలు తీవ్ర ఆందోళన,



ఎమ్మిగనూరు,జూన్, 13 (శ్రీ చక్ర):- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని హామీల పథకం అమలు చేస్తామన్న కూటమి సర్కారుకు మహిళల నుండి గట్టి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. తల్లికి వందనం పథకం నిధులను ఏదో ఒక సాకులతో కోతలు పెట్టి మాకు ఎనిమిది ఎకరాలు పొలం ఉన్నప్పటికీ గాను కూటమి ప్రభుత్వం అదే సాకుతో మాకు అనర్హులుగా ప్రకటించిందని లబ్ధిదారులైన జాలవడి గ్రామానికి చెందిన జి. విరుపాక్షమ్మ జి.దేవమ్మ వారు మాట్లాడుతూ ఇక మా పిల్లల్ని చదివించడం లేదంటూ ఎందుకంటే మాకు తల్లికి వందనం పథకం డబ్బులు రాలేదంటూ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని, మాలాంటివారు ప్రతి ఒక్క గ్రామంలో చాలా మంది ఉన్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుతు మంత్రంగా తల్లికి వందనం పథకం నిధులు మంజూరు చేసస్తూ ఏదో గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి త్వరలోనే మహిళల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నాయి. రాబోవు ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని తల్లికి వందనం పథకం నిధులు రాని మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిడిపి ప్రభుత్వం చెప్పేది కొండంత చేసేది గోరంత అన్న సామెతకు ఇదొక నిదర్శనం అని జాలవడి గ్రామస్తులైన మహిళా మండలి సభ్యురాలైన జి.విరూపాక్షమ్మ తెలిపారు. కూటమి ప్రభుత్వం తూతూ మంత్రంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తూ మాలాంటి వ్యక్తులకు నమ్మక ద్రోహం చేసిన టిడిపి ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని మహిళా సంఘం నాయకులైన జి.విరూపాక్షమ్మ, జి.దేవమ్మ "శ్రీ చక్ర -ప్రతినిధితో 'తెలిపారు.




ఏపీ రాజధాని ( అమరావతి మహిళ లపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసు లో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అయి ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్నారు. దీంతో ఆయన బెయిల్ కోసం ( సుప్రీం కోరును ఆశ్రయించారు. కింది కోర్టులో బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరుచేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలి స్తూ.. మరోసారి అమరావతిపై అస భ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మి నేనికి సుప్రీం ధర్మాసనం సూచిం చింది. భవిష్యత్తులో మరింత జాగ్ర త్తగా ఉండాలనిహెచ్చరిం చింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నా మని పేర్కొంది. విడుదలకు సంబం ధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసిం ది.నవ్యాంధ్ర రాజధాని అమరావతి వేశ్యల కేసులో యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ను పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల జగన్ చానల్లో యాంకర్ కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబే ట్లో.. అమ రావతి దేవతల రాజ ధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచితవ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

## అంతులేని విషాదం వెనుక.....

అహ్మదాబాద్ నుంచి లండన్ గాత్విక్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం కుప్పకూలింది.ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు. అయితే, విమానం టేకాఫ్ సమయంలో వింగ్ ఫ్లాప్‌లు సమస్యగా ఉండొచ్చని విమానయాన నిపుణులు చెప్పారు. విమానం దిగుతున్నట్లు, అది నేలను తాకినప్పుడు పెద్ద పేలుడు సంభవించినట్లు చూపిస్తుంది.విమానయాన నిపుణుడు జెఫ్రీ థామస్ మాట్లాడుతూ "నేను వీడియోను చూసినప్పుడు, చక్రాలు ఇంకా బయట ఉన్నాయి, కానీ ఫ్లాప్‌లు లోపలికి వెళ్లాయి" అని అన్నారు."ఇది వింతగా ఉంది. ఎందుకంటే విమానం పైకి లేవడానికి సాయం కోసం ఫ్లాప్‌లను సాధారణంగా టేకాఫ్ తర్వాత కొంత సమయం పాటు బయట ఉంచుతారు" అని జెఫ్రీ అన్నారు.చక్రాలు సాధారణంగా 10?15 సెకన్ల తర్వాత లోపలికి వెళ్తాయి. తర్వాత 10?15 నిమిషాలలో ఫ్లాప్‌లను నెమ్మదిగా లోపలికి లాగుతారు" అని ఆయన అన్నారు.మరో నిపుణుడు టెర్రీ టోజర్ మాట్లాడుతూ "వీడియోను చూసి చెప్పడం కష్టం, కానీ ఫ్లాప్‌లు విచ్చుకుని ఉన్నట్లు కనిపించడం లేదు. విమానం సరిగ్గా టేకాఫ్ కాలేకపోవడానికి అదే కారణం కావచ్చు'' అని అన్నారు."ఫ్లాప్‌లను సరిగ్గా సెట్ చేయకపోతే, అది మానవ తప్పిదం కావచ్చు. కానీ, వీడియో దానిని నిరూపించేంత స్పష్టంగా లేదు" అని మాజీ పైలట్, బకింగ్‌హామ్‌షైర్ న్యూ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్ అయిన మార్కో అన్నారు.లండన్‌కు టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం రెండు ఇంజిన్లు పనిచేయకపోవడంతో మేడే కాల్ చేశారు. వెంటనే అది నియంత్రణ కోల్పోయిన మెడికల్ కాలేజీ హాస్టల్ బిల్డింగ్ మీద కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందిలో ఒక్క ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డాడు. మెడికల్ కాలేజీలో లంచ్ టైం కావడంతో చాలా మంది మెడికోలు తినడానికి వచ్చారు. అదే సమయంలో విమానం కూలడంతో మంటలు చెలరేగి దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ఈ ప్రమాదంలో మెడికల్ కాలేజీ హాస్టల్లోని 24 మంది మెడికోలు సైతం ప్రాణాలు కోల్పోయారు. మృతుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది మరియు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చింది. అహ్మదాబాద్‌లోని సివిల్ హాస్పిటల్ పక్కన ఉన్న బిజె మెడికల్ కాలేజీ హాస్టల్‌పై విమానం కూలిపోయింది. భోజన సమయంలో ఈ సంఘటన జరిగింది, ఆ సమయంలో హాస్టల్‌లోని మెస్ ఏరియా వైద్య విద్యార్థులతో నిండి ఉంది. శిథిలాల ఫోటోలు మరియు వీడియోలు మరియు హాస్టల్‌పై ప్రమాదం యొక్క ప్రభావం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి, ఇది దేశవ్యాప్తంగా షాక్ మరియు దుఃఖాన్ని రేకెత్తిస్తోంది.మరోవైపు విమానయాన శాఖ తన దర్యాప్తును వేగంగా ప్రారంభించింది. విమాన ప్రమాదంపై దర్యాప్తుకు రంగంలోకి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దిగింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రొటోకాల్స్ ప్రకారం ప్రమాద ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. మరోవైపు వివిధ విభాగాల్లోని నిపుణులతో హై-లెవెల్ కమిటీ ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిటీ అధ్యయనం చేయనుంది.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తులో సహాయం చేయడానికి యూకే నుంచి అధికారులు భారత్ వస్తున్నారు.ఇండియాలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకు సాయం చేయడానికి సిద్ధమని తాము అధికారికంగా చెప్పినట్లు యూకే ఎయిర్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ తెలిపింది.విమానంలో బ్రిటిష్ పౌరులు ఉన్నందున, యూకే బృందానికి దర్యాప్తులో నిపుణుల హోదా ఇవ్వనున్నారు."మేం నిపుణుల బృందాన్ని ఇండియాకు పంపుతున్నాం. ఈ విషాద సమయంలో ఈ ఘటనతో ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి మేం బాధపడుతున్నాం" అని ఏఏఐబీ తెలిపిందిఅమెరికా దర్యాప్తు అధికారులు కూడా భారత్ రానున్నారు.యూఎస్ బృందానికి నాయకత్వం వహించనున్నట్లు, క్రాష్ దర్యాప్తుకు సహాయం చేయనున్నట్లు నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టీఎస్‌బీ) ఎక్స్‌లో తెలిపింది.ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసీఏవో) అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా భారత ప్రభుత్వం అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని పేర్కొంది.కూలిపోయిన విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్. ఇది అమెరికాలో తయారైంది. మరో వైపు ఈ ప్రమాదం 37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను తిరిగి తెచ్చింది. ఆ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వల్ల కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో కూలిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత దారుణమైన విమాన ప్రమాదంగా భావిస్తారు.అది 1988 సంవత్సరం. నవంబర్ 19న, బోయింగ్ 737-200 విమానం అహ్మదాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో, వాతావరణం సరిగా లేకపోవడటం వల్ల, విమానం ల్యాండింగ్‌లో ఇబ్బందిని ఎదుర్కొంది. ఈ సమయంలో, ల్యాండ్ కావడానికి ప్రయత్నిస్తుండగా, విమానం విమానాశ్రయానికి సమీపంలోని నోబుల్ నగర్ సమీపంలోని వరి పొలంలో పడిపోయింది. ఇక్కడ విమానం నేలను ఢీకొట్టి కూలిపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో ఉన్న 135 మందిలో 133 మంది మరణించారు. 2 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో చాలా మంది మరణించారు.

# ట్రబుల్ షూటర్ కి ట్రబుల్స్...

విజయవాడ, జూన్ 13,ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు.మాజీ మంత్రి పేర్ని నాని చుట్టూ ఉచ్చు బిగుస్తోందా? ఆయన అరెస్టు తప్పదా? ఆయనతో పాటు కుమారుడు కిట్టు అరెస్టు అవుతారా? అందుకే పేర్ని నాని పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పేర్ని నానిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా రేషన్ బియ్యం పక్కదారి విషయంలో నాని భార్యపై కేసు నమోదు అయింది. వారికి చెందిన గోదాముల నుంచి పౌరసరఫరాల శాఖకు చెందిన బియ్యం పెద్ద ఎత్తున మాయం అయ్యింది. అప్పట్లో భార్య పేరిట కేసు నమోదు కావడంతో ఓ 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు పేర్ని నాని కుటుంబ సభ్యులు. అప్పట్లో కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. న్యాయస్థానం మంజూరు చేయడం తరువాత బయటకు కనిపించారు.అయితే ఇటీవల పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. గతంలో మాదిరిగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా అవతారం ఎత్తారు. పార్టీ శ్రేణులు, కేసుల బాధితుల విషయంలో జగన్మోహన్ రెడ్డి నానికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఆయన సైతం పాత విధానంలో మాదిరిగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. కూటమి నేతలకు సవాల్ విసురుతున్నారు. దీనిని ఎంత మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు టిడిపి, జనసేన శ్రేణులు. పేర్ని నాని విషయంలో అంత ఉదాసీనత ఎందుకని కూటమి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి తరుణంలో పేర్ని నాని చుట్టూ నకిలీ ఇళ్ల పట్టాల కేసు బిగుసుకుంటున్నట్లు సమాచారం.2024 సార్వత్రిక ఎన్నికలకుముందు రాజకీయ లబ్ధి పొందేందుకు పేర్ని నాని నకిలీ ఇళ్ల పట్టాలు సృష్టించారన్నది ప్రధాన ఆరోపణ. 2024 ఎన్నికల్లో తాను తప్పుకున్నారు. తన కుమారుడు కిట్టుకు అవకాశం ఇచ్చారు. అయితే అక్కడ రాజకీయ ప్రత్యర్థిగా సీనియర్ నేత కొల్లు రవీంద్ర ఉన్నారు. ఈ నేపథ్యంలో కుమారుడిని గెలిపించుకునేందుకు నియోజకవర్గంలో నకిలీ ఇళ్ల పట్టాలు వేలాదిగా అందించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ కేసును తెరపైకి తెస్తోంది కూటమి ప్రభుత్వం. రాజకీయ లబ్ధి కోసం వేలాది మందిని మోసం చేశారని అభియోగాలు మోపుతోంది.

అందుకే మాజీమంత్రి పేర్ని నానితో పాటు ఆయన కుమారుడు కిట్టు సైతం అరెస్టు అవుతారని ప్రచారం నడుస్తోంది.మరోవైపు సొంత నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో అత్యవసర సమావేశం నిర్వహించారు మాజీమంత్రి పేర్ని నాని. తన విషయంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. తన భార్యను జైల్లో పెడతారని భావించి 15 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానని చెప్పుకొచ్చారు. ఇటువంటి పరిస్థితి ఇంకో నాయకుడికి రాకూడదని అభిప్రాయపడ్డారు. ఒకానొక దశలో రాజకీయాలనుంచి తప్పుకుంటే మేలు అన్న నిర్ణయానికి వచ్చినట్లు కూడా చెప్పారు. అయితే ఇంతకు పదింతలు అనుభవించే రోజులు మున్ముందు ఉన్నాయని హెచ్చరించారు. మొత్తానికి అయితే అరెస్టుల జాబితాలో మరో మాజీ మంత్రి చేరడం విశేషం.

# ఎయిమ్స్‌లో మరిన్ని వైద్య సేవలు అందించాలి

మంగళగిరి:మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, మంగళగిరి ఎయిమ్స్ పాలక మండలి సభ్యులు వల్లభనేని బాలశౌరి కోరారు. ఢిల్లీలో కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరీ పుణ్య శ్రీవాత్సవ, జాయింట్ సెక్రటరీ అంకితా మిశ్రా బుందేలా తో గురువారం ఆయన సమావేశమయ్యారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో 25 లక్షల మంది రోగులకు వైద్య సేవలు అందించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మంది రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించి రాష్ట్రంలోనే నెంబర్ ఒన్ ఆసుపత్రిగా పేరుగాంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్నందున ఎటువంటి రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అవసరమైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రికి ప్రతి రోజూ తరలివచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో అదే స్థాయిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. క్యాన్సర్ బాధితులను ఆదుకునేందుకు క్యాన్సర్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కోవిడ్ 19 సమయంలో తాత్కాలిక క్రిటికల్ కేర్ బ్లాక్ ను ఏర్పాటు చేసి, రోగులకు వైద్య సేవలు అందించాలని, అదేవిధంగా శాశ్వతంగా ఒక క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయాలన్నారు. రోగులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు ఎయిమ్స్ లో మాత్రమే పొందగలుగుతారని, ప్రతి ఒక్కరూ మాస్టర్ హెల్త్ చెకప్ చేయించుకునే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుని ప్రజా మన్ననలను పొందేలా తమ వంతు కృషి చేయాలని ఎంపీ బాలశౌరి కోరారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్న లోకేష్

**- ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం సిఫార్సు లేఖలిచ్చే పరిస్థితి రావాలన్నది ధ్యేయం**

**- పాలకుల బొమ్మలు లేకుండా నాణ్యమైన కిట్లు**

**- నగరంలో మూడు స్కూల్స్ హైస్కూల్స్ గా అప్ గ్రేడ్ చేసాం**

**- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

రాజమహేంద్రవరం :ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా విద్యావ్యవస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) చెప్పారు. సిటిలో అప్ గ్రేడ్ అయిన అన్నపూర్ణమ్మపేట సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, వి ఎల్ పురం శ్యామలాంబ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్, మోరంపూడి స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ను శుక్రవారం ఉదయం ఆయన పంపిణీ చేసారు. ఆయా పాఠశాలల్లో అప్ గ్రేడ్ చేసిన తరగతి గదులను ప్రారంభించి ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయివేటు పాఠశాలల్లో సీట్లకు సిఫార్సు లేఖల కోసం తల్లిదండ్రులు వస్తూ ఉంటారని గుర్తుచేసారు. అయితే వచ్చే రెండు మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీటు కోసం సిఫార్సు చేయమని తమ దగ్గరకు లేఖల కోసం వచ్చేలా విద్యావ్యవస్థలో మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ మార్పులు తెస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన విద్యాకిట్లకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని ఎమ్మెల్యే వాసు చెబుతూ, గతంలో జగనన్న బొమ్మలు ఉండేవని, ఇప్పుడు పాలకుల బొమ్మలు కాకుండా రాష్ట్రపతిగా చేసిన ఉపాధ్యాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతొ ఆయన బొమ్మ వేసి కిట్లు ఇప్పుడు ఇస్తున్నామని అన్నారు. గతంలో యూనిఫారంలు, బ్యాగులు ఏమాత్రం నాణ్యత లేకుండా ఉండేవని, ఇప్పుడు అత్యంత నాణ్యత గల బ్యాగులు, యూనిఫారంలు ఇస్తున్నామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఇక ఇప్పటివరకు పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం ఉంటేనే బాగా చదువుతారని భావించి జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్నం భోజన పథకం మంత్రి లోకేష్ ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. గతంలో జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో పథకాలు పెడితే, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతొ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే వాసు హర్షధ్వానాల మధ్య చెప్పారు. డొక్కా సీతమ్మ ఓపిక ఉన్నంతకాలం ఎవరు ఆకలితో వచ్చిన లేదనకుండా కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించిన డొక్కా సీతమ్మ దాతృత్వాన్ని గుర్తించి ఆనాటి బ్రిటిషు ప్రభుత్వం ప్రశంసించిందని అటువంటి మహనీయురాలి గురించి విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టినట్లు ఆయన చెబుతూ ఇదీ కూటమి ప్రభుత్వ విశాలమైన ఆలోచనకు నిదర్శనమన్నారు. అలాగే సిటీలోని సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, శ్యామలాంబ స్కూల్, మోరంపూడి స్కూల్స్ లో 8వ తరగతి వరకు మాత్రమే ఉండగా, తల్లిదండ్రుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్స్ గా మార్చాలని ప్రతిపాదన పంపిన వెంటనే ప్రభుత్వం ఆమోద ముద్ర వేసిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇక ఇన్నాళ్లూ భయపడుతూ వస్తున్న బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ ల పని కూడా పడుతున్నామని, ఇప్పటికే చాలామందిని గుర్తించామని, ఇంకా ఎవరైనా ఉంటె తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు చేపడతామని, భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. ఏవైనా తేడా వస్తే గతంలో ప్రశ్నించడానికి భయపడే పరిస్థితులు ఉండేవని ఇప్పుడు అలాంటిదేమీ ఉండదని, ఏ సమస్య వచ్చినా మీ శాసనసభ్యునిగా నేను ఉన్నానని అలాగే పైన ఒక పక్క ముఖ్యమంత్రి చందరాబు, మరోపక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇంకోపక్క మంత్రి లోకేష్ కూడా ప్రజల కోసమే అనుక్షణం ఆలోచిస్తూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, మాలే విజయలక్ష్మి, చింతా జోగినాయుడు, పోలాకి పరమేష్, సనపతి సత్తిబాబు, కిలపర్తి నాగభూషణం, దాస్యం ప్రసాద్, బోను ఈశ్వరి, ఆడారి లక్ష్మీ నారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకం అమలకు శ్రీకారం

**మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్**

బ్రహ్మంగారిమఠం ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలుకు మా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనిఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గారు అమలు చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల ఇరవై ఏడు వేల 164 మంది విద్యార్థులకు 8,745 కోట్ల రూపాయలు తల్లుల ఖాతాల్లో మా ప్రభుత్వం జమ చేయనుందన్నారు.ఒకటవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థుల్లో ఎవరికైనా జాబితాలో పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వెంటనే పథకం వర్తింపజేస్తాం అని సీఎం తెలిపారన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పింఛన్ల పెంపు ,అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం పథకం -2 అమలు చేస్తున్నామని మైదుకూరు శాసనభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# ఇంకో రెండు మున్సిపాల్టీలు... గాయబ్...

ఒంగోలు, జూన్ 13,ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒకేరోజు రెండు షాక్ లు తగిలాయి. రెండు మున్సిపాలిటీలు ఆ పార్టీ నుంచి చేజారిపోయాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మరోవైపు ప్రకాశం జిల్లా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆ రెండు మున్సిపాలిటీలు కూటమి కైవసం చేసుకుంది. 2021 మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అయితే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో సీన్ మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కూటమి వైపు మొగ్గు చూపడంతో.. ఈ రెండు మున్సిపాలిటీల్లో టిడిపి పాగా వేసింది.బొబ్బిలిలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వైస్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి మద్దతుగా 22 మంది కౌన్సిలర్లు నిలిచారు. మార్కాపురంలో 35 మంది కౌన్సిలర్లకు గాను 19 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో ఈ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చవిచూసింది. బొబ్బిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రమాదేవి పై అవిశ్వాసం ఏకపక్షంగా నెగ్గింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది, టిడిపికి చెందిన పదిమంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్, ఆపై ఎమ్మెల్యే బేబీ నాయనా రమాదేవికి వ్యతిరేకంగా ఓటు వేశారు. 22 మంది మద్దతుతో అవిశ్వాసం నెగ్గినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అయితే రమాదేవి పై పెట్టిన అవిశ్వాసానికి అదే పార్టీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ 2 చెలికాని మురళీకృష్ణ రావు మద్దతు పలికి షాక్ ఇచ్చారు. ఇటీవల బొబ్బిలి మున్సివల్ చైర్మన్ సాగు వెంకట మురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం పెట్టడంతో ఆయన పదవి కోల్పోయారు. టిడిపికి చెందిన శరత్ బాబు చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఇప్పుడు వైస్ చైర్మన్ పదవి పోవడంతో నోటిఫికేషన్ జారీ కానుంది.ప్రకాశం జిల్లా మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణరావుపై కూడా అవిశ్వాసం నెగ్గింది. త్వరలో ఈ పదవి టిడిపికి దక్కనుంది. మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉంటే వైసిపి 30, టిడిపి ఐదు స్థానాలను గెలుచుకుంది. అయితే మున్సిపల్ చైర్మన్ పని తీరు నచ్చక 12 మంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. అనంతరం 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి ప్రతిపాదన పెట్టారు. అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించారు. 23 మంది కౌన్సిల్ సభ్యులతో పాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 19 మంది ఓటు వేశారు. దీంతో చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. ఈ పదవి సైతం టిడిపి ఖాతాలో చేరనుంది.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి

తిరుపతి,కర్నాటక కోలార్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి వస్తున్న లారీని ఆంధ్ర ట్రాన్స్పోర్ట్ బస్సు ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మరణించారు. 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు, వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. 55 ఏళ్ల వ్యక్తి, 18 ఏళ్ల మహిళ, 5 ఏళ్ల చిన్నారి మరణించారు. హోసాకోట్ తాలూకాలోని గొట్టిపుర గేట్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఏపీ03 జడ్ 0190 రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన ఆంధ్ర ట్రాన్స్పోర్ట్ బస్సు తిరుపతి నుండి బెంగళూరుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కోలార్-హోసాకోట్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వచ్చిన ప్రమాదంలో ఆంధ్ర ట్రాన్స్పోర్ట్ బస్సు పూర్తిగా నుజ్జునుజ్జు అయింది.బస్సు లారీని ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, లారీ నిద్రిస్తున్నప్పుడు వెనుక నుండి ఢీకొట్టింది. ఢీకొన్న బస్సు ముందు భాగం మరియు ఒక వైపు పూర్తిగా దెబ్బతిన్నాయి. క్షతగాత్రులు హోస్కోట్లోని సిలికాన్ సిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## వృత్తి నిపుణు సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి భూపతిరాజు

కాకినాడ,2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడలో ఏర్పాటు చేసిన వృత్తి నిపుణుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసదస్సుకు కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా..మంత్రి శ్రీనివాస్ వర్మ మీడియా తో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు అవుతుందని ఈకాలంలో చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టు చెప్పారు. కేంద్రంలో తొలిసారి 2014 లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పుడు 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం నాలుగవ స్థానం చేరడం అభినందనీయమన్నారు.18 వేల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించామని, ఇంకా రోడ్డులు, జాతీయ రహదారి వంటివి నిర్మించామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి 34 లక్షల కోట్లు కేటాయించిందని అమరావతి 15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టు 12 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం 11వేల 400 కోట్లు ప్యాకేజీ కేటాయించిందని, కాకినాడలో 78వేల ఇళ్ల నిర్మాణాలకు నిధులను అలాగే కాకినాడ స్మార్ట్ సిటీ నిమిత్తం1950 కోట్లు అందించిందన్నారు.అభివృద్ధి సంక్షేమానికి చిరునామాగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మారిందని చెప్పారు...

# జిల్లా వ్యాప్తంగా ఈనెల 14న యోగా ప్రదర్శనలు

### 6149 వేదికల్లో నిర్వహించే యోగా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



కర్నూలు,జూన్ 13 (శ్రీచక్ర): యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 07 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదిక ల్లో నిర్వహించే యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేదికల వద్ద యోగా మ్యాట్లు, త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆన్లైన్ లో నమోదు చేసుకున్న యోగా ఔత్సాహికులు, యోగా శిక్షకులు చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు 10,91, 993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మెడికల్ ఆఫీసర్, ఆయుష్ డాక్టర్లను నియమించామని,వీరు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్






కర్నూలు, జూన్ 13 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూ లు పట్టణ ప్రజలకు తెలపడం ఏమనగా కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ కలిగిన కూడలి నందు సిస్టం అమల్లో ఉన్నది కావున ప్రజలు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసి వాహనం ముందుకు వెళ్లిన, వ్యతిరేక దిశలో వాహనంలో నడిపిన ఎడల సదరు వాహనమునకు ర్లవ్ కెమెరా ద్వారా ఆటోమేటిక్ గా చలానా వేయబడుతుందన్నారు. వాహనదారుడు పదేపదే ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలు అతిక్రమించిన యెడల సదరు వాహనమునకు నిబంధనలు అతిక్రమించిన ప్రతిసారి చలానా పైను రెట్టింపు అవుతుంది, వాహనం పైన ఉన్న చలానాలు సకాలంలో చెల్లించని యెడల వాహనము సీజ్ చేయబడును. కావున ప్రజలు విషయం గమనించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ సిగ్నల్స్ మేరకు వాహనం నడిపి ప్రమాదాల నివారణకు సహకరించగలరని కర్నూల్ ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్ తెలిపారు.

# జగన్ వర్సెస్ లోకేశ్

### సోషల్ మీడియా వార్

విజయవాడ, జూన్ 13, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

### 27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం
### రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనుల ఖర్చు గ్రీన్ సిగ్నల్
### నగరపాలక మేయర్ బి.వై. రామయ్య



కర్నూలు, జూలై 13 (శ్రీచక్ర): నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు, రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనూస్, విక్రంసింహా రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, తదితరులు పాల్గొన్నారు.×ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి1. నగరంలో ప్రధాన కూడళ్లలో వార్నింగ్ సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయుటకు రూ.49.00 లక్షలతో సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు తీసుకున్న ముందస్తు అనుమతి పొందిన అంశమును ధృవీకరించారు. 2. దిగువ శ్రేణి సహాయకుల తుది సీనియారిటీ జాబితా ప్రకారం సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్స్ మేరకు అర్హత గల యం.డి.ఫరూఖ్, అహమ్మద్, టి.శ్రీనివాసులు, జి.సుహైల్ అహమ్మద్‌లను ఎగువ శ్రేణి సహాయకులుగా పదోన్నతి కల్పించేందు ఆమోదం తెలిపారు.3. 4వ వార్డ్ కుమ్మరి వీధి నందు మేజర్ డ్రైన్ నిర్మాణానికి రూ.33.00 లక్షలు కేటాయింపు. 4. 7వ వార్డు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు. 5. 8వ వార్డు పెద్దపడఖాన రూ.22 లక్షలతో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి ఆమోదం. 6. 12వ వార్డు అబ్రార్ కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ కాలువ, వడ్డేగిరి సంఘం కార్యాలయం వద్ద సిసి రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయింపు. 7. 44వ వార్డు బాలాజీ బ్యాంగిల్స్ నందు రూ.17 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఆమోదం. 8. 44వ వార్డులో మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు నందు రూ.24 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.9. 48వ వార్డు యన్.వి.ఆర్. హోటల్ వద్ద రూ.30.60 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు. 10. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.37.60 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.11. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.19.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణం.12. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.46 లక్షలు కేటాయింపు. 13. 52వ వార్డు సాయిబాబా సంజీవయ్య నగర్ నందు రూ.36.80 లక్షలతో సిసి రహదారి విస్తరణకు ఆమోదం తెలిపారు. 14. 28వ వార్డు బి.ఆర్. రెడ్డి కాలనీ నందు పందిపాడు ప్రాంతం నందు రూ.49.80 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 15. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ నందు డబ్ల్యూ.బి.యం. రహదారి నిర్మాణానికి రూ.42.00 లక్షలు కేటాయింపు. 16. 35వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు రూ.25 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.17. 40వ వార్డు బాలాజీ నగర్ నందు రూ.34 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.18. 1619 వీధి కుక్కలను పట్టి వాటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి ఆంటిరాబిస్ వ్యాక్సినేషన్ వేసి కుక్కలు పునరుత్పత్తి కాకుండా నవోదయ వెట్ సొసైటీకు నిర్ణయించిన రేటు ప్రకారం అగు ఖర్చు రూ.24.29 లక్షలను చెల్లించుటకు ఆమోదం.19. నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, పార్కింగ్ స్థలాలను 2025 -2026 ఒక సంవత్సరమునకు గాను రోజు వారి ఫీజులు వసూలు చేయు హక్కును లీజుకు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. 20. ఇండోర్ స్టేడియం, క్రికెట్ ఒ టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ కోర్టులకు సంబంధించి లీజుదారుల లీజు హక్కును రద్దు పరుస్తూ లీజుదారులు చెల్లించవలసిన బకాయిలను రెంట్ రికవరీ ఆక్ట్ ద్వారా వారి నుండి వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనుచు మరియు తిరిగి వాటిని ఇతరులకు బహిరంగ వేలం ద్వారా లీజు నిర్వహణ బాధ్యతల హక్కును కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.21. ఐటిసి కంపేనికి ఎదురుగా క్రిష్ణా నగర్ ఫ్లై ఓవర్ దగ్గర ఉన్న వెండర్ జోన్‌ను స్థానిక కార్పొరేటర్ అభ్యర్ధన మేరకు ప్రస్తుత లీజుదారుడికే మరో 3 సంవత్సరముల కాలమునకు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు. 22. 19వ వార్డు మదర్ ల్యాండ్ నందు రూ.49.50 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 23. 20వ వార్డు సనత్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రూ.35 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్. 24. 20వ వార్డు వాసవి నగర్ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు. 25. రాజ్‌విహార్ సమీపంలోని సుంకులమ్మ ఆలయం నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు హంద్రీ తీరాన ఒడ్డును పటిష్టం చేసేందుకు రూ.50 లక్షలు మంజూరు చేశారు.

# జగన్మోహన్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు

### టీడీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన తెలుగు మహిళలు






కర్నూలు, జూన్ 13 (శ్రీచక్ర): రాష్ట్ర మహిళలపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు మండిపడ్డారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట సర్కిల్ లో మహిళలు నిరసన తెలిపారు. సాక్షి టీవీలో డిబేట్‌లను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో అసభ్యకరంగా మాట్లాడిన విషయంపై జగన్ ఇంతవరకు ఖండించలేదన్నారు. సాక్షి ఛానెల్‌లో నిర్వహించిన అసహ్యకరమైన డిబెట్‌ను సుప్రీంకోర్టు సమర్ధించలేదన్నారు. కొమ్మినేనికి బెయిల్ వచ్చిందని సంబరపడిపోతున్నారని, అయితే సుప్రీంకోర్టు ఎక్కడా కొమ్మినేని శ్రీనివాసరావు తప్పు చేయలేదని చెప్పలేదని పేర్కొన్నారు. వేలాది మంది ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి ఆ వ్యాఖ్యను తప్పుబడుతుంటే.. జగన్ మాత్రం మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. కొమ్మినేనికి సుప్రీంకోర్టు ఇచ్చింది కండిషన్ బెయిల్ మాత్రమే అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రాష్ట్ర మహిళల పట్ల అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన వారికే మద్దతు పలుకుతునారన్నారు. మహిళలంటే జగన్‌కు చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ అహంకార దోరణిని గమనిస్తున్నారని చెప్పారు. జగన్ ఇప్పటికైనా మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కరపత్రాలను రోడ్డుపై పోసి నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రమణమ్మ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు మారుతి శర్మ, మహిళ నేతలు శాంతమ్మ, రాధమ్మ, రేష్మ , ఆయాత్, జనసేన నాయకురాలు అనిత, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, టిడిపి బూత్ ఇంచార్జీలు, పాల్గొన్నారు.


# ధర్మాచరణము మీదనే వ్యక్తి వికాసము సమాజాభ్యుదయము మా యొక్క ముఖ్య ఉద్దేశం, ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





ఎమ్మిగనూర్, జూన్, 13( శ్రీ చక్ర):- వ్యక్తి వికాసము సమాజం మీదను, సమాజాభ్యుదయము వ్యక్తి మీదను పరస్పరం ఆధారపడి ఉన్నందున ప్రతి వ్యక్తి ధర్మాన్ని ఆచరించవలెనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, చల్ల కూలూరు గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్బంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా సి. తులశమ్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి శాంతమ్మ, యం.మాధవ స్వామి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, భజన మండలి అధ్యక్షులు నల్లన్న, హార్మోనిస్టు నారాయణదాసు,బి.నర్సప్ప, పెద్దయ్య స్వామి, అర్చకులు రామాంజనేయులు, రాముడు, జయ రాముడు, దామోదర్ నాయుడు, మహేశ్, వీరేశ్, కొండన్నతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం ఆర్టిసి కాంప్లెక్స్ లో ఆర్డీవో అకస్మిక తనిఖీ









రామచంద్రపురం, జూన్ 13(శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల రామచంద్రపురం ఏపీఎస్ ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ నందు ఆకస్మిక తనిఖీ, నిర్వహించారు . ఈ మేరకు శుక్రవారం ఆమె ఈసంధర్బంగా బస్సు డిపో నందు ప్రయాణికులకు కల్పిస్తున్నటువంటి సేవలు,సౌకర్యాలు,డిపో నందు శుభ్రత, క్యాంటీన్లో అమ్మే తినుబండారాలు వాటి యొక్క ధరలు వంటి తదితరు విషయాలు తెలుసుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కాంప్లెక్స్ పరిధిలో గల టాయిలెట్స్ , టూ- వీలర్ పార్కింగ్ ధరలు పై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఈతనిఖిల్లో పాల్గొన్నారు .



# వైస్ చైర్మన్ కు ఘన సన్మానం..




వెల్దుర్తి జూన్ 13 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వర్రెడ్డి ని పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయిన సందర్భంగా గ్రామ సచివాలయానికి సంబంధించిన ఉద్యోగులు శుక్రవారం సచివాలయం నందు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పత్తికొండ మార్కెట్ యార్డ్ కు తమ వంతు సేవలందించి అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పుల్లగుమ్మి గ్రామ సచివాలయ ఉద్యోగులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల డీసీఓ పద్మజ కు ఘనంగా సన్మానం



కోట జూన్ 13 (శ్రీచక్ర) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం చిత్తూరు, తిరుపతి జిల్లాల సమన్వయకర్త గా(డీసీఓ) పద్మజ నియమితుల య్యారు. ఈ సందర్బంగా శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నీయమితులైన డీసీఓ పద్మజ ను తిరుపతి జిల్లా ఔట్సోర్సింగ్ సిబ్బంది కలసి అభినందనలు తెలిపి పూలమాలలు, శాలువాలు తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవా,పనబాక హేమంత్,సహానాజీ,శ్యామ్, సుబ్బారావు, రత్నం,విష్ణు,సనత్ భాస్కర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం " తల్లికి వందనం" విడుదల చేసిన సందర్బంగా...,చంద్రబాబు నాయుడు కు పాలాభిషేకం కార్యక్రమం...,



కోట జూన్ 13 (శ్రీ చక్ర) : తల్లి కి వందనం కింద 67 లక్షల మందికి ఒకేరోజు 10 వేల కోట్ల రూపాయలు జమచేసి మాట నిలబెట్టుకున్న మంచి ప్రభుత్వం అని, అదేవిధంగా అందరి ద్వారా మన్ననలందుకుంటున్న కూటమి ప్రభుత్వం అని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ అన్నారు.ఈ సందర్బంగా శుక్రవారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 13 వేల రూపాయలు తల్లుల అకౌంట్ లో జమ అయిందని తెలిపారు.తమ బిడ్డలు అందరు చదివితేనే,ఆ తల్లికి అసలైన ఆనందం ఒక బిడ్డకు కాదు ఎంతమంది బిడ్డలు ఉన్నాకూడా తల్లికి వందనం ఇస్తానని చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని తెలిపారు.ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను తు.చా తప్పకుండా క్రమపద్దతిలో చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం మాట ఇచ్చినట్టే కుటుంబంలో ఎంతమంది ఉన్నా తల్లికి వందనం లబ్ది పొందారన్నారు.అంతేకాకుండా తల్లికి వందనం లబ్ధి పొందిన కోట పట్టణం మహిళలు సీఎం నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోకర్ల.మధు యాదవ్,మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు, దారా సురేష్,షేక్ శంషుద్దీన్, షేక్ నౌషద్,షేక్ నాయక్,తల్లం. శ్రీనివాసులు,తిరుమల శెట్టి కోటేశ్వరరావు,నంద మోహన్,రవి వర్మ, మహిళా నాయకురాలు,సిద్దపరెడ్డి పోలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవరంలో వైద్య శిబిరం



కోట జూన్ 13 (శ్రీచక్ర): కోట మండలం సిద్దవరం పంచాయతీలో వల్లిపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలును నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలును పరిష్కరించుకోవచ్చునన్నారు. గుండె, కిడ్నీ సమస్యలును ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదన్నారు.రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడానికి సాధ్యం అవుతుందని తెలిపారు.అనంతరం స్థానిక గ్రామస్థులు పలు వైద్య పరీక్షలును చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్,డాక్టర్ శివ శంకర్,సూపర్ వైజర్ భువనేశ్వరి,ఏఎన్ఎమ్ నాగమణి, ఎమ్ ఎల్ హెచ్ పీ సౌజన్య,ఆశా వర్కర్లు తిరుపాలమ్మ,రామమ్మ లు ఉన్నారు.

# స్పౌజ్ పింఛన్ల కోసం ఎదురు చూపు

నంద్యాల జూన్ 13 - స్పౌజ్ పింఛన్ల జూన్ 12న పంపిణీకి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది కాని కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఎప్పుడు పంపిణీ చేస్తారని ఎదురు చూస్తున్నారు. నంద్యాల పట్టణంలో 204 స్పౌజ్ పింఛన్లు మంజూరు అయ్యాయి. వీరికి ప్రతి నెలా 8 లక్షల 16 వేలు ఖర్చు అవుతుందన్నారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా భరోసానిస్తుం టాయి. ప్రతి నెలా పింఛన్ తీసుకుంటున్న బాధి తులు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా పెద్ద లోటే. వారికి ఊతం ఇవ్వాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయిం చింది. భాగంగా 2023 డిసెం బరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య సామాజిక పింఛను పొందుతూ మృతిచెందిన వారి జీవిత భాగస్వాములకు బదలాయించి స్పౌజ్ పింఛన్లను ఇవ్వాలని దరఖాస్తులు స్వీక రించారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# జిల్లాలోని కాలువలు, చెరువులు, గట్లు ఆక్రమణలను గుర్తించి తొలగించుటకు కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.

భీమవరం జూన్ 13 (శ్రీ చక్ర) కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వాచ్ డాగ్ కమిటీ సభ్యులు మరియు రెవిన్యూ డివిజన్ అధికారులతో ఆక్రమణదారుల నుండి కాలువలు, చెరువులు ట్యాంక్ గట్లు రక్షణ కోసం జిల్లాస్థాయి వాచ్ డాగ్ కమిటీ సమీక్ష సమావేశమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని చెరువులు, కాలువలు గట్లపైన గల ఆక్రమణలు గుర్తించి తొలగించుటకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఫ్యాక్టరీలు, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారాలు, సెప్టిక్ ట్యాంకులు వలన మంచినీటి కాలువలు, చెరువులు కలుషితమ య్యే ప్రదేశాలను గుర్తించి తొలగించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 6,892 అక్రమణలకు గాను రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన 350.38 ఎకరాలు ఆక్రమణలను గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ నెలాఖరు నాటికి ఆక్రమణలను పూర్తిస్థాయిలో గుర్తించాలని, ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జూలై నెల నుండి మూడు నెలల కాలంలో జిల్లాలో ఆక్రమణలన్నీ తొలగించే చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలువలు చెరువులు ఏ ప్రదేశంలో పొల్యూషన్ కు గురవుతున్నాయో గుర్తించి సంబంధిత శాఖలకు తెలియజేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారికి సూచించారు. మున్సిపల్, పంచాయతీ శాఖలు సంబంధించిన ఆక్రమణలు ఆయా శాఖలు తొలగించే చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ కి సంబంధించిన ఆక్రమణలను సంబంధిత తహసిల్దార్ ద్వారా తొలగించే కార్యక్రమము చేపట్టాలని అన్నారు. ఈ



కార్యచరణకు సంబంధించి ప్రతి నెల నాలుగో శనివారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, ఏసీబీ శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ సిహెచ్ రవికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎనాలిస్ట్ తేజస్వి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు మున్సిపల్ కమిషనర్లు, రామచంద్రారెడ్డి, ఎం ఏసుబాబు, టి.రామ్ కుమార్, బి విజయ సారథి, ఎం.జి కృష్ణమోహన్, మున్సిపల్, ఇరిగేషన్, డ్రైన్స్, డి ఈ లు, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ఉచిత చికిత్సలకు ఏ హాస్పిటల్ అయినా డబ్బులు వసూలు చేస్తే , తీవ్రమైన కఠిన చర్యలు

- భారీ మొత్తంలో అపరాధ రుసుము విధిస్తాం
-మూడవ హెచ్చరికతో ఎన్టీఆర్ వైద్య సేవ గుర్తింపు రద్దుకు సిఫార్సు..- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..










భీమవరం జూన్ 13 (శ్రీచక్ర ) భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సేవలకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై 17 హాస్పిటల్స్ కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను విచారించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కోసం చేస్తున్న వైద్య సహాయాన్ని తూట్లు పొడిచే విధంగా కొన్ని హాస్పిటల్స్ డబ్బులు వసూలు చేయడంపై సంబంధిత హాస్పిటల్స్ యాజమాన్యాలపై కలెక్టర్ తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరికలను చేశారు. లేని జబ్బులను ఉన్నట్టుగా చూపించి వైద్యం చేయడమేనా మీ పని తీవ్ర స్వరంతో గర్జించారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతారా అని ప్రశ్నించారు. ఏ చిన్న పొరపాటు జరిగిన ఎంతటి హాస్పటల్ నైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పుట్టిన పిల్లలకు కామెర్లు లేకుండానే, కామెర్ల పేరిట ఫోటో థెరపీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ హాస్పిటల్స్ లో పుట్టిన ప్రతిబిడ్డ రక్త నమూనాలను సేకరించి పరీక్షించడం జరుగుతుందని, ఫోటో థెరపీ అవసరం లేకుండానే చికిత్స చేసినట్లు తెలిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని, ఆలోచన ధోరణిలో మార్పు రావాలని ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వసతులతో కూడిన ప్రసూతి సేవలను ఉచితంగా అందిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఆసుపత్రి డెంగ్యూ లేకుండానే డెంగ్యూ పేరిట వైద్యంచేసి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో డి ఎం ఒ హెచ్ ఓ ఆదేశాల మేరకు సంబంధిత రోగుల నుండి శాంపిల్స్ కలెక్షన్ చేయడం, డెంగ్యూ అనేది వాస్తవం కాదని స్పష్టం కావడంతో ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందనీ సంబంధిత హాస్పిటల్ డాక్టర్ ని గట్టిగా నిలదీశారు. ఒకవేళ డెంగ్యూ పాజిటివ్ వస్తే మీరు ప్రభుత్వ ఆసుపత్రికి తెలియజేయాలి కదా, ఇది ఎంత ప్రమాదకరమైన విషయమో మీకు తెలియదా, తెలియజేయకపోవడంతోనే మీ ఉద్దేశ్యం ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందని తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. డెంగ్యూ అనేది ఎంత ప్రమాదకరమో మీకు డాక్టర్ గా తెలియదా? దీని ప్రభావం ప్రజల మీద ఉంటుందా లేదా ఇటువంటి ప్రశ్నలతో తీవ్రంగా మందలించారు. డెంగ్యూ పేరిట వసూలు చేసిన మొత్తానికి మూడు రెట్లు కలిపి అపరాధ రుసుముగా వసూలు చేయాలని ఆదేశించారు. అదే ఆసుపత్రి ఇంకొక కేసు కేసు విషయంలో రూ.80 వేలు వసూలు చేసినందుకు దానికి రెట్టింపు కలిపి అపరాధ రుసుముగా వసూలు చేయాలని ఆదేశించారు. స్మైల్ డెంటల్ హాస్పిటల్ అండ్ ఫేషియల్ సర్జరీ సెంటర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స చేయకుండానే చికిత్స చేసినట్లు బిల్లు క్లైమ్ చేశారు అనే అభియోగంలో వాస్తవం లేదని ధ్రువీకరించారు. తప్పుడు పిర్యాదులు చేసిన కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పిర్యాదుదారుని ఆరోపణలో వాస్తఅవాస్తవాలను పూర్తిగా తెలుసుకుని, ఆధారాలతో వార్తలు వ్రాయాలని సున్నితంగా తెలియజేశారు. ఏ విధమైన ఆరోపణలు మీ దృష్టికి వచ్చిన ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ తో ధృవీకరించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ కు పేదవారు ఎంతో నమ్మకంతో అప్పు చేసి ఆర్థికంగా చితుకుపోతూ వైద్యానికి వస్తున్నారని, వారి బలహీనతను ఆసరాగా చేసుకుని వైద్యం పేరిటి అప్పులు పాలు చేయవద్దని, వారికి ఉన్న జబ్బుకు మాత్రమే వైద్యం చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతా బాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి సూర్యనారాయణ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, వర్మ హాస్పిటల్, తణుకు యాపిల్ హాస్పిటల్, రాజర్షి హాస్పిటల్, ఆర్కే గాయత్రి హాస్పిటల్, సూరి తేజ ఆర్థోపెడిక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, యూనియన్ హాస్పిటల్స్ ఆఫ్ రామలక్ష్మి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సూర్య నర్సింగ్ హోమ్, స్టార్ హాస్పిటల్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్, తేజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు సంబంధించిన డాక్టర్లు, వారి ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గొల్లపాలెం మార్కెట్లో పారిశుద్ధ్యం పడకేసింది...!

మార్కెట్ ప్రాంగణంలో తెల్ల పురుగులుతో గగుర్పాటు దృశ్యాలు
అధికారులు నిర్లక్ష్యానికి బెంబేలుతున్న వర్తకులు
బహిరంగంగా చేప, కోడి వ్యర్థాలు వదిలోవేడంతో పురుగులు
పారిశుధ్యంపై అధికారులు నిర్లక్ష్యం దేనికి సాంకేతమో
పొంచివున్న ప్రజల ఆరోగ్య సమస్య









కాజులూరు, జూన్ 13(శ్రీచక్ర) కాజులూరు మండలం గొల్లపాలెం మార్కెట్లో అధికారులు నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసింది .దీంతో స్థానికంగా చేపపొలును,కోడి వ్యర్ధాలు ఎక్కడ పడితే అక్కడ వదిలివేయడంతో తెల్ల పురుగులు పట్టి ఆ ప్రాంగణం అంతా దుర్వాసనతో రహదారి చోదకులకు ముక్కున వేలేసుకునే పరిస్థితి ఇక్కడ దాపురించింది.ఇక్కడ పారిశుధ్యంపై నిర్లక్ష్యంమే ప్రదాన కారణంగా చెప్పుకోవచ్చు ఇంత జరుగుతున్నా స్థానిక పంచాయతీ అధికారులకు పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, తెల్ల పురుగులు పుట్టుకు రావడంతో స్థానిక ప్రజలతోపాటు, వారపు సంత వ్యాపారస్తులు సైతం బెంబేలెత్తుతున్నారు.గతంలో ఇక్కడ మార్కెట్లో పారిశుద్ధ్య విషయంలో ఎప్పటికప్పుడు ఒక నిర్ణీత కాలానికి శుభ్రం చేయటం చెత్తాచెదారం లేకుండా చేయటం కొనసాగేది . ఇటీవల కాలంలో ఆ సాంప్రదాయానికి నీళ్లు వదిలి పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంతో వ్యవహరించడం గ్రామంలో సైతం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ శుక్రవారం రోజున వారపు సంత జరుగుతుంది. ఇక్కడ సంతకు వెల్ల,కాపవరం, హాసన్ బాద, ఆర్యవటం గొల్లపాలెం, ఉండూరు, తదితర గ్రామాల నుండి వ్యాపారస్తులు భారీ స్థాయిలో సరుకులు తెచ్చుకుని శుక్రవారం సంతలో అమ్ముకుంటారు. అలాగే ఇక్కడ శుక్రవారం సంతకి చుట్టుపక్కల పది పదిహేను గ్రామాలు నుండి వినియోగదారుల సైతం ఎంతో ఉత్సాహంగా వచ్చి కొనుక్కుని వెళుతూ ఉంటారు.వీరు ఇందుకు గాను ఆరోజు ప్రత్యేకించి



రుసుము సైతం చెల్లిస్తారు. ఇది అనాధనుండి కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న ఇక్కడ సాంప్రదాయం. అయితే శుక్రవారం సంత కారణంగా మార్కెట్ ప్రాంగణం తో పాటు రహదారుల సైతం గురువారమే శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి సంత మార్కెట్ ని శుభ్రపరచి సుందరంగా తీర్చిదిద్దేవారు. అనంతరం శనివారం ఉదయమే మళ్లీ మార్కెట్ని యథాప్రకారం శుభ్రం చేసి గ్రామ ప్రజలతో పాటు రహదారు చోదకులకు ఏ విధమైన పారిశుద్ధ్య లోపం లేకుండా ఉంచేవారు.దీంతో శుక్రవారం మార్కెట్లో వర్తకులు తమ సరుకులు అమ్ముకునేందుకు ఏవిధమైన ఇబ్బందులు ఉండేవి కావు. అయితే ఈ సాంప్రదాయం కాలక్రమేణ కనుమరుగై పారిశుధ్యంపై ప్రభావం చూపుతుంది.ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయూ యదావిధిగా వారపు సంత చేవేసుకొనేందుకు పలువురు వ్యాపారస్తులు యథాప్రకారం వారివారి కేటాయించిన స్థలాల్లో దుకాణాలు వేసుకునేందుకు వచ్చారు దీంతో అక్కడ తెల్ల పురుగులు గుట్టలు గుట్టలుగా వీరవిహారం చేయడం చూచి అవాక్కయ్యారు.దీంతో మార్కెట్లో ప్రస్తుతం పారిశుద్ధ్యం పరిస్థితి స్థానిక నేతలు దృష్టికి తీసుకువెళ్ళారు.విషయం స్దానిక విలేకరుల దృష్టికి సైతం వెళ్ళడంతో పరిస్థితి గమనించిన స్థానికులు సైతం ఇక్కడ ముమ్మాటికీ పారిశుధ్యం లోపమే కారణమని స్పష్టంగా కనిపిస్తుంది.గత్యంతరంలేని పలువురు వ్యాపారులు ప్లాస్టిక్ ట్రేలు తెచ్చుకుని అమర్చుకుని కూరగాయలు అమ్ముకున్నారు.హూటాహూటీన బ్లీచింగ్ చల్లారు.విషయం స్థానిక నేతలు ద్వారా తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి రవి వెంటనే స్పందించి పంచాయతీ కార్మికులను ఆదేశించారు.దీంతో హూటాహూటీన మార్కెట్లోకి వెళ్ళి బ్లీచింగ్ చల్లించారు.దీంతో ఇక్కడ పారిశుధ్యంపై బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యాలు పోటోలు తీస్తుండగా పురుగులు పట్టిన దృశ్యాలు తీయమని అప్పటికే అక్కడకు చేరుకున్న పలువురు వ్యాపారస్తులు అడగడంతో వారితో వ్యంగ్యంగా మాట్లాడినట్లు పలువురు వ్యాపారులు ఈసంధర్బంగా పేర్కొన్నారు.అలాగే ఇక్కడ పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శి రవి ని ఆంధ్రప్రభ ప్రతినిధి ప్రశ్నించగా పారిశుద్ధ్యం విషయంలో ఇక మీదట కఠినమైన చర్యలు తీసుకుని త్వరలో సమస్యకు పరిష్కారం చూపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రాణాలతో ఎలా బయటపడ్డానో నాకే తెలియదు..

## విమాన ప్రమాదంపై మృత్యుంజయుడు



గుజరాత్ రాష్ట్రంలో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిర్ ఇండియా బోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది మరణించారు. అయితే, ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను మీడియాతో పంచుకున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడటం ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉందన్నారు.'నేను ప్రమాదం నుంచి ఎలా సజీవంగా బయటపడ్డానో నాకే తెలియదు. ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉంది. కొద్దిసేపు నేను చనిపోయాననే అనుకున్నా. కానీ కళ్లు తెరిచి చూడగా.. బతికే ఉన్నా. నేను మెల్లగా నా సీటు బెల్టు తీసి అక్కడి నుంచి బయటకు వచ్చా. నా ముందు ఉన్న ఎయిర్ హోస్టెస్, ప్రయాణికులు చనిపోయి ఉన్నారు. కొన్ని క్షణాల్లోనే మంటలు చెలరేగాయి. నేను గ్రౌండ్ ఫ్లోర్‌కు దగ్గరగా ఉన్నా. అక్కడ కొంత స్థలం ఉంది. అక్కడి నుంచి బయటకు వచ్చా. భవనం గోడ ఎదురుగా ఉండటంతో ఎవరూ బయటకు రాలేకపోయారు' అంటూ తాను బయటపడ్డ తీరు గురించి వివరించారు. ఇక ప్రమాదం ఎలా జరిగిందని అడగ్గా.. 'టేకాఫ్ అయిన ఒక నిమిషం తర్వాత.. విమానం గాల్లో స్ట్రక్ అయినట్లు అనిపించింది. అప్పుడు గ్రీన్, వైట్ లైట్లు పడ్డాయి. పైలట్లు విమానాన్ని పైకి లేపేందుకు ప్రయత్నించగా.. అది వేగంగా వెళ్లి భవనంపై కూలిపోయింది' అని చెప్పుకొచ్చారు.బ్రిటిష్ జాతీయుడైన 38 ఏండ్ల రమేశ్ విమానంలో 11ఏ సీటులో కూర్చున్నారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్ వెనుక ఈ సీటు ఉంటుంది. తన కుటుంబాన్ని కలిసేందుకు భారత్‌కు వచ్చిన రమేశ్ తన సోదరుడు అజయ్ కుమార్ రమేశ్(45)తో కలసి లండన్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

విమానంలోని 11ఏ సీటులో కూర్చున్న రమేశ్ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు. విమానం టేకాఫ్ అయిన 30 సెకండ్లకే భారీ శబ్దం వినిపించిందని, అంతలోనే విమానం కూలిపోయిందని తెలిపాడు. అంతా క్షణాలలో జరిగిపోయింది అని రమేశ్ చెప్పుకొచ్చారు.ప్రమాదంలో రమేశ్‌కు ఛాతీ, కళ్లు, కాళ్లకు బలమైన దెబ్బలు తగిలాయి. అంతకుముందు, విమానం కూలిపోయి దగ్ధమవుతుండగా గాయపడిన రమేశ్ అంబులెన్సు వైపు నడుచుకుంటూ వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విమానంలో ఇతర ప్రయాణికుల పరిస్థితి గురించి స్థానికులు రమేశ్‌ను అడగడం కనిపించింది. విమానం పేలిపోయింది అని గుజరాతీలో రమేశ్ చెప్పడం వినిపించింది.11ఏ సీటు ప్రత్యేకతలుఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8(డ్రీమ్‌లైనర్స్)లో 11ఏ సీటు ఎకానమీ క్లాస్ క్యాబిన్‌కు చెందిన మొదటి వరుసలో ఉంటుంది. బిజినెస్ క్లాస్‌కి వెనుక ఉంటుంది. క్యాబిన్‌కి అభిముఖంగా కూర్చుని చూస్తే ఎడమ వైపున 11ఏ సీటు ఉంటుంది. విమానం రెక్కలు ఉండే ప్రదేశానికి రెండు వరుసల ముందు ఈ విండో సీటు ఉంటుంది. ప్రమాద సమయాలలో సురక్షిత సీటుగా పరిగణించే 11ఏ సీటు ఎమర్జెన్సీ డోర్‌కు వెనుకనే ఉంటుంది.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : మల్లెల రామనాథం



కొత్తగూడెం అర్బన్, జూన్ 13 : ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సకల జనులు నిస్వార్థంగా, త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా, బలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల పాటు సాగిన తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. దాదాపు 1,300 మంది బలిదానాలకు పాల్పడ్డారన్నారు.ఇంత ఘన చరిత్ర ఉన్న ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు పెన్షన్, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు వాటా కల్పించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలోఎస్‌కే నబి సాహెబ్, బరగడ దేవదానం, కుడిక్యాల ఆంజనేయులు, హుస్సేన్,బుడగం నాగేశ్వర్ రావు, మూల నాగిరెడ్డి ఉన్నారు.


# జులై 1న బల్కంపేట అమ్మవారికి కళ్యాణం..

## ఏర్పాట్లపై ఎమ్మెల్యే తలసాని సమీక్ష




హైదరాబాద్ : బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జులై 1వ తేదీన అమ్మవారి కళ్యాణం, 2వ తేదీన రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో అంగరంగ వైభవంగా అమ్మవారి కళ్యాణం నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు నగరం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆలయం ముందు నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని భక్తులు అందరూ వీక్షించే విధంగా ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా క్యూ లైన్‌లలో తోపులాట జరగకుండా పటిష్టమైన బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో మ్యాన్ హోల్స్, డ్రైనేజీ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.క్యూ లైన్‌లలో వచ్చే భక్తులకు తాగునీరు అందించేందుకు సరిపడా వాటర్ ప్యాకెట్‌లు, సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతేకాకుండా భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే వారికి అవసరమైన వాటర్ వాటర్ ట్యాంకర్‌లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్ట్‌లలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో స్ట్రీట్ లైట్‌లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలని, కళ్యాణం సందర్భంగా అవసరమైన ప్రాంతాలలో తాత్కాలిక ప్రాతిపదికన లైట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు బందోబస్తు కోసం అదనపు పోలీసు సిబ్బందిని నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కళ్యాణం, రథోత్సవం దృష్టిలో ఉంచుకుని రెండు రోజుల పాటు ట్రాఫిక్ డైవర్షన్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వాలంటీర్‌లకు ఫోటో గుర్తింపు కార్డులను అందజేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్, దేవాలయ అధికారులకు చెప్పారు. జోగినీలు, శివసత్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. 2వ తేదీన నిర్వహించే అమ్మవారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పోలీసు అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చెట్ల కొమ్మలను తొలగింపుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాలలో 4 హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్, కార్పొరేటర్ సరళ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఆర్ అండ్ బి ఈఈ రవీంద్ర మోహన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, ఆలయ సూపరింటెండెంట్ హైమావతి, ఎలెక్ట్రికల్ ఏడీ కిషోర్, స్ట్రీట్ లైట్ డీఈ కిరణ్మయి, శానిటేషన్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సార్ నగర్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, జోగిని శ్యామల, బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, పీయూష్ గుప్తా, బలరాం, ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీకి 492 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



కేతేపల్లి, జూన్ 13 : మూసీ ప్రాజెక్ట్‌కు ఎగువ ప్రాంతాల నుండి శుక్రవారం 492.24 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 645 (4.46 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 640.85 (3.41 టీఎంసీలు) అడుగులకు పెరిగింది. గత నెల రోజులుగా ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాలైన హైదరాబాద్, జనగామ, వరంగల్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల ఇన్‌ఫ్లో నిలకడగా 400 క్యూసెక్కులకు పైగా వస్తుంది. ఏప్రిల్ నెలలో ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదల నిలిపి వేసిన సమయం నుండి ఇప్పటి వరకు సుమారు 17 అడుగుల మేర ప్రాజెక్ట్ నీటిమట్టం పెరిగింది. ఇన్‌ఫ్లో ఇదే స్థాయిలో కొనసాగితే ఈ నెల చివరి వరకు నీటిమట్టం 640 అడుగులకు చేరుకునే అవకాశం ఉంది. ప్రాజెక్ట్‌లో నీటిమట్టం పెరుగుతుండటం, వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో అధికారులు కాల్వలకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

# విమాన శిథిలాల నుంచి.. డిజిటల్ వీడియో రికార్డర్‌ను స్వాధీనం చేసుకున్న గుజరాత్ ఏటీఎస్



అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం కూలిన ఎయిర్ ఇండియా విమానం శిథిలాల నుంచి డిజిటల్ వీడియో రికార్డర్ (డీవీఆర్) లభించింది. ప్రమాద స్థలానికి చేరుకున్న గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు దీనిని స్వాధీనం చేసుకున్నారు. 'ఇది ఒక డీవీఆర్. దీనిని మేం శిథిలాల నుంచి స్వాధీనం చేసుకున్నాం. ఫోరెన్సిక్ ల్యాబ్ బృందం ఇక్కడికి వస్తుంది' అని ఏటీఎస్ అధికారి మీడియాతో అన్నారు. అయితే విమాన శిథిలాల్లో లభించిన డిజిటల్ వీడియో రికార్డర్ (డీవీఆర్)ను పరిశీలించిన తర్వాత ఎయిర్ ఇండియా విమానం ప్రమాదం గురించి కొంత సమాచారం తెలిసే అవకాశమున్నది.కాగా, గురువారం లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం కొన్ని క్షణాల్లోనే ఎత్తు కోల్పోయి మెడికల్ కాలేజీ బిల్డింగ్‌పై కూలిపోయి పేలిపోయింది. భారీగా మంటలు, పొగలు వ్యాపించాయి. క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు.గ్ర్భాంతి కలిగించిన ఈ విమాన ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు.

# చౌటుప్పల్‌లో సర్వీస్ రోడ్డు పనులు చేపట్టాలని సీపీఐ నిరసన



చౌటుప్పల్ , జూన్ 13 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన సర్వీస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత 4 నెలల క్రితం పనులు చేపట్టి నేటికి పూర్తి చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిచిన డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపించి వాహనాలు వెళ్లితే కూలుతున్నట్లు మండిపడ్డారు.వానాకాలంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపాలిటి కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు ఉడుత రామలింగం, కొండూరి వెంకటేశ్, టంగుటూరి రాములు, బోయ మంకులు, బెదరకోట యాదయ్య, యు.నర్సింహ్మా, రేగొండ భిక్షపతి, ఏ.శ్రీను పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



ఊట్కూర్ : ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ఎంపీవో లక్ష్మీ నరసింహరాజు అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం వల్లంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. పలువురు అంగన్‌వాడీ చిన్నారులను పాఠశాలలో చేర్పించారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అంజమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు శశిధర్ రెడ్డి, సత్యపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు శిరీష , సావిత్రి , ఆశ కార్యకర్త మణెమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి: మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 13: ఆషాఢ మాస బోనాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. ఆషాఢ మాస బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. ఆషాఢ మాస బోనాలు, క్రిస్మస్ పండుగ, రంజాన్ పండగలకు ప్రభుత్వం నిధులు కేటాయించడంతోపాటు ముస్లింలకు ఇఫ్తార్ విందుతోపాటు తోఫాలను అందజేశారని, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు భోజనాలు, గిఫ్ట్ లను అందజేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆషాఢ మాస బోనాలకు అన్ని దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి పండగను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఇంటర్నేషనల్ హాస్టల్ ను తెరవాలి

హైదరాబాద్,తార్నాకలోని ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ హాస్టల్ మెస్ ను ఈరోజు సాయంత్రం వరకు ప్రారంభించని పక్షంలో విద్యార్థులు అందరం నిరాహారదీక్షకు దిగుతామని హాస్టల్ విద్యార్థులు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రెండు రోజులుగా హాస్టల్ మెస్ మూసివేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ హాస్టల్ భవనం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను, వివిధ రాజకీయ పార్టీలను ఏకం చేసి నిజాం కళాశాలను, అలాగే సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రెండవరోజు కొనసాగుతున్న ఆర్టీయే తనిఖీలు

రంగారెడ్డి,రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా స్కూల్ బస్సుల పై రెండో రోజు ఆర్టీఏ దాడులు కొనసాగాయి. లంగర్ హౌస్ టిప్పుఖాన్ బ్రిడ్జి వద్ద విద్యార్థులను తరలించే ప్రైవేట్ స్కూల్ బస్సుల పై ఫోకస్ చేసారు. నిబంధలను పాతర వేస్తున్న స్కూల్ బస్సు లను సిజ్ చేసారు. ఫిట్నెస్ లేని 12 బస్సులు సిజ్ చేసారు. ఫిట్నెస్ లేనిబస్సు లో విద్యార్థులను తరలిస్తున్న యజమాన్యాల పై సీరియస్ అయ్యారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిబంధనలు పాటించని స్కూల్ కు నోటీసులు జారీ చేసారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఐపిఎల్‌లో అన్‌సోల్డ్.. క్రిస్ గేల్ రికార్డు బద్దలుకొట్టిన కివీస్ ఓపెనర్



కాలిఫోర్నియా: అమెరికాలో జరుగుతున్న మేజర్ క్రికెట్ లీగ్-2025లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ ఆలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. లీగ్‌లో సాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆలెన్ శుక్రవారం వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో 296 స్ట్రైక్ రేటుతో కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేశాడు. ఇందులో ఐదు ఫోర్లుతో పాటు.. ఏకంగా 19 సిక్సులు బాదాడు. ఈ క్రమంలో అతడు పలు రికార్డులను బద్దలు కొట్టాడు. కేవలం 49 బంతుల్లోనే 150 పరుగుల స్కోర్ దాటి.. టి-20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల స్కోర్ దాటిన క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. 34 బంతుల్లోనే ఆలెన్ బాదిన శతకం టోర్నమెంట్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. ఈ క్రమంలో అత్యంత వేగంగా సెంచరీ సాధించిన కివీ క్రికెటర్‌గా కూడా ఫిన్ అలెన్ నిలిచాడు.ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. కొన్ని నెలల క్రితం ఐపిఎల్ వేలంలో ఫిన్ ఆలెన్‌ని కూడా రూ.2కోట్ల బేస్ ధరకి వేలం వేశారు. కానీ, అతన్ని కొనుగోలు చేసేందుకు ఏ ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. ఇప్పుడు అతని మేజర్ క్రికెట్ లీగ్‌లో సంచలనం సృష్టించాడు. అంతేకాక, ఇక టి-20 ఇన్నింగ్స్‌లో 19 సిక్సులు కొట్టి ఆలెన్ క్రిస్‌గేట్ రికార్డును బద్దలు కొట్టాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో గేల్ ఓ మ్యాచ్‌లో 18 సిక్సులు కొట్టాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. ఆలెన్ వీరోచిత ఇన్నింగ్స్‌తో యూనికార్న్స్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసింది. లీగ్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. భారీ లక్ష్య చేధనతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్ 13.1 ఓవర్లలో 146 పరుగలకే ఆలౌట్ అయింది. దీంతో యూనికార్న్స్ 123 పరుగుల తేడాతో విజయం సాధించింది. లీగ్ చరిత్రలో ఇంత భారీ తేడాతో విజయం సాధించడం ఇదే తొలిసారి.


## రెండు ఫైనల్స్ ఓడినా.. తగ్గని శ్రేయస్ అయ్యర్ బలుపు!

టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) చేతిలో ఖంగుతిన్న శ్రేయస్ అయ్యర్.. తాజాగా మరో ఫైనల్లో ఓటమిపాలయ్యాడు. ముంబై టీ20 ప్రీమియర్ లీగ్‌లో సోబో ముంబై ఫాల్కన్స్ జట్టును నడిపించిన శ్రేయస్ అయ్యర్‌కు గురువారం జరిగిన ఫైనల్లో నిరాశే ఎదురైంది. ముంబై సౌత్ సెంట్రల్ మరాఠ రాయల్స్ జట్టుతో జరిగిన తుది పోరులో సోబో ముంబై ఫాల్కన్స్ జట్టు 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లోనూ శ్రేయస్ అయ్యర్ (17 బంతుల్లో 12) తీవ్రంగా నిరాశపరిచాడు. దాంతో ముంబై ఫాల్కాన్స్ జట్టుకు ఓటమి తప్పలేదు.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. మ్యాచ్ అనంతరం ట్రోఫీ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా రన్నరప్‌గా నిలిచిన శ్రేయస్ అయ్యర్ టీమ్‌కు రూ. 50 లక్షల ప్రైజ్‌మనీని అందజేశాడు. అనంతరం రన్నరప్ మెడల్ శ్రేయస్ అయ్యర్ మెడలో వేయబోతుండగా.. అతను రోహిత్ శర్మ చేతుల్లో నుంచి లాక్కున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియోపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కొందరు రోహిత్-అయ్యర్ మధ్య ఉన్న సాన్నిహిత్యానికి ఇది నిదర్శనమని సానుకూలంగా కామెంట్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం అయ్యర్ తీరును తప్పుబడుతున్నారు. ముఖ్య అతిథుల ముందు అలా ప్రవర్తించడం సరికాదని, మెడల్ లాక్కోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు ఫైనల్స్ ఓడినా శ్రేయస్ అయ్యర్‌కు బలుపు తగ్గడం లేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. అతిథుల పట్ల ఇలా ప్రవర్తించడం అయ్యర్‌కు ఇది తొలిసారి కాదని, గతంలో బీసీసీఐ ప్రెసిడెంట్ పట్ల కూడా అయ్యర్ ఇలానే ప్రవర్తించాడని గుర్తు చేస్తున్నారు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయానంతరం బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ భారత ఆటగాళ్లకు వైట్ జాకెట్స్ తొడిగాడు. శ్రేయస్ అయ్యర్ మాత్రం.. జాకెట్ తొడిగించుకోకుండా తీసుకొని స్వయంగా వేసుకున్నాడు. బీసీసీఐ పెద్దల ముందు కాస్త యాటిట్యూడ్ చూపించాడు. అప్పట్లో ఈ వీడియో కూడా నెట్టింట వైరల్ కాగా.. బీసీసీఐ పెద్దల ముందు అయ్యర్ తన బలుపు చూపించాడని, ఈ ఎక్స్‌ట్రాలే తగ్గించుకోవాలని నెటిజన్లు మండిపడ్డారు.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ రిటైర్మెంట్‌పై కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించని అయ్యర్.. వారి అభిమానుల ఆగ్రహానికి గురయ్యాడు. అయ్యర్ ఈ అటిట్యూడ్ తగ్గించుకుంటేనే టీమిండియా కెప్టెన్‌గా ఎదుగుతాడని లేకుంటే అత్యంత వేగంగానే భారత క్రికెట్‌కు దూరమవుతాడని నెటిజన్లు హెచ్చరిస్తున్నారు.




## సీక్రెట్‌గా భారత్ వీ భారత్-ఏ ప్రాక్టీస్ మ్యాచ్.. ఎందుకంటే!

ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. ఇప్పటికే జట్టులోని ప్రధాన ఆటగాళ్లు భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ లయన్స్ జట్టుతో రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడారు. శుక్రవారం నుంచి భారత్, భారత్-ఏ జట్ల మధ్య సన్నాహక మ్యాచ్ జరగనుంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌ను పూర్తిగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షించనున్నాడు. తుది జట్టు ఎంపికతో పాటు ఇంగ్లండ్ కండిషన్స్‌కు అలవాటు పడేందుకు ఈ మ్యాచ్‌ను ఉపయోగించుకోనున్నారు.అయితే ఈ మ్యాచ్‌కు ప్రత్యక్ష ప్రసారం లేదు. మీడియాను కూడా అనుమతించడం లేదు. క్లోజ్ డోర్స్ మధ్య ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. స్థానిక అభిమానులను కూడా అనుమతించరు. జట్టు వ్యూహాలు గోప్యంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలోనూ ఇలానే ఓ ప్రాక్టీస్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు ఫస్ట్-క్లాస్ స్టేటస్ లేదు. ఇది కేవలం ఒక ప్రాక్టీస్ గేమ్ మాత్రమే. ఇందులో చేసే పరుగులు, తీసిన వికెట్లు ఆటగాళ్ల ఫస్ట్-క్లాస్ రికార్డుల్లో చేరవు.భారత్-ఏ, భారత జట్లలోని ఆటగాళ్లు రెండు టీమ్స్‌గా విడిపోయి ఈ మ్యాచ్ ఆడుతారు. నాలుగు రోజుల పాటు 360 ఓవర్ల మ్యాచ్ జరుగుతుంది. ప్రతీ ఒక్కరు బ్యాటింగ్ చేసేలా.. బౌలింగ్ చేసేలా ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. టెస్ట్ క్రికెట్‌కు అవసరమైన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది.నేటి(జూన్ 13) నుంచి జూన్ 16 వరకు బెకన్‌హామ్‌లోని కెంట్ కౌంటీ క్రికెట్ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. తుది జట్టు ఎంపిక విషయంలో ఉన్న సందేహాలను ఈ మ్యాచ్ ద్వారా తీర్చుకోనున్నారు. ముఖ్యంగా కుల్దీప్ యాదవ్-రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి-శార్దూల్ ఠాకూర్‌లో ఎవర్ని ఆడించాలనే అంశాలపై ఈ మ్యాచ్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత జట్టు తరఫున ఓ ఆటగాడు,లేదా సపోర్ట్ స్టాఫ్ మెంబర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన వివాలను పంచుకోవచ్చు. ఓవరాల్‌గా ఇది నాలుగు రోజుల పాటు ఫస్ట్ క్లాస్ స్టేటస్ లేని, గోప్యంగా ఆడే ఒక పూర్తి స్థాయి టెస్ట్ మ్యాచ్ సిమ్యులేషన్ ప్రాక్టీస్ గేమ్ మాత్రమే.



## విమాన ప్రమాద మృతులకు సంతాపం..

### లార్డ్స్‌లో నల్లరిబ్బన్లు ధరించిన క్రికెటర్లు




అహ్మదాబాద్ విమాన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. లండన్‌కు బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే చెట్టును ఢీకొని.. సమీపంలోని వైద్య కళాశాల హాస్టల్ భవనంపై కూలింది. యావత్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురి చేసిన ఈ ఘటనపై పలు దేశాల నాయకులు సంతాపం తెలియజేశారు. లార్డ్స్ మైదానంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (చిఅ) ఫైనల్ ఆడుతున్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు సైతం సంతాపం తెలిపి.. నల్ల రిబ్బన్లు ధరించారు.గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదం 241 మందిని పొట్టనబెట్టుకుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూటీసీ ఫైనల్ మూడో రోజు ఆసీస్, సఫారీ ఆటగాళ్లు మృతులకు సంతాపం తెలిపారు. తొలి సెషన్ ప్రారంభానికి ముందు ఇరుజట్ల ఆటగాళ్లు, స్టేడియంలోని ప్రేక్షకులు అందరూ నిల్చొని నిమిషం సేపు మౌనం పాటించారు.ఆ తర్వాత భుజానికి నల్ల రిబ్బన్లుకట్టుకొని మైదానంలోకి దిగారు దక్షిణాఫ్రికా ప్లేయర్లు. ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెటర్లు సైతం మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఆతిథ్య జట్టుతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న టీమిండియా శుక్రవారం ఇంట్రా స్క్వాడ్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది.గురువారం మధ్యాహ్నం ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం లండన్‌కు బయల్దేరింది. అందులో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీషర్లు, 8 మంది పోర్చుగల్ దేశస్థులు సహా కెనడాకు చెందిన ఒకరు అయితే.. టేకాఫ్ అయిన 2-3 నిమిషాల్లోనే చెట్టును ఢీకొని సమీపంలోని వైద్య కళాశాల వసతి గృహం భవంతిమీద పడిపోయింది. అనంతరం భారీ పేలుడుతో విమానం తునాతునకలైంది. ఈ ఘటనలో వైద్య కళాశాలలోని 24 మంది మెడికోలు ప్రాణాలు విడిచారు.యావత్ ప్రపంచాన్నిఉ లిక్కిపడేలా చేసిన ఈ ప్రమాదంలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిలా బయటపడ్డాడు. శవాల దిబ్బగా మారిన ఘటనా స్థలం నుంచి రమేశ్ విశ్వకుమార్ అనే 38 ఏళ్ల వ్యక్తి నడుచుకుంటూ అంబులెన్స్ వరకూ వెళ్లాడు. ప్రస్తుతం అతడికి చికిత్స అందిస్తున్నారు. ఊహించుకోవడానికే వణుకు పుట్టే ఈ ప్రమాదంలో రమేశ్ ప్రాణాలతో ఉండడం నిజంగా అద్భుతం.

## ఫ్యామిలీ ఎమర్జెన్సీ.. ఇండియాకు తిరిగొచ్చిన గౌతం గంభీర్



న్యూఢిల్లీ: టీమిండియా క్రికెట్ కోచ్ గౌతం గంభీర్. ఇంగ్లండ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల అతను వచ్చినట్లు తెలుస్తోంది. జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో అయిదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కావాల్సి ఉన్నది. గౌతం గంభీర్ తల్లికి గుండెపోటు వచ్చినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారు. అయితే వచ్చే వారం మళ్లీ గంభీర్ .. ఇంగ్లండ్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## టీ20ల్లో గేల్ రికార్డును బ్రేక్ చేసిన ఫిన్ అల్లెన్



న్యూయార్క్: న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అల్లెన్ దుమ్మురేపాడు. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో సెంచరీతో కదం తొక్కాడు. టీ20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. ఓక్లాండ్ కొలేసియం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో శాన్ ఫ్రాన్సిస్‌కో తరపున ఫిన్ అలెన్ ఆడాడు. వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 51 బంతుల్లో 151 రన్స్ చేశాడు. 296 స్ట్రయిక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేశాడు. అల్లెన్ ఇన్నింగ్స్‌లో అయిదు ఫోర్లు, 19 సిక్సర్లు ఉన్నాయి.ఈ ఇన్నింగ్స్‌తో అల్లెన్ టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ 150 చేశాడు. కేవలం 49 బంతుల్లో అతను మైలురాయి అందుకున్నాడు. 34 బంతుల్లోనే సెంచరీ బాదాడు. టీ20లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన తొలి కివీస్ బ్యాటర్‌గా నిలిచాడతను. టోర్నమెంట్ చరిత్రలో ఫాస్ట్ సెంచరీ చేసిన బ్యాటర్ అయ్యాడు. తాజా ఇన్నింగ్స్‌లో క్రిస్ గేల్‌తో పాటు సాహిల్ చౌహాన్ రికార్డులను అతను బ్రేక్ చేశాడు. టీ20ల్లో ఒకే ఇన్నింగ్స్‌లో గతంలో గేల్, చౌహాన్‌లు అత్యధికంగా 18 సిక్సర్లు బాదారు. ఫిన్ అల్లెన్ ఈ మ్యాచ్‌లో 19 సిక్సర్లు కొట్టి ఆ రికార్డును తుడిచేశాడు.వాస్తవానికి ఆరు నెలల క్రితం ఫిన్ అల్లెన్‌కు ఐపీఎల్ వేలంలో చుదు అనుభవం ఎదురైంది. అల్లెన్‌ను ఒక్క ఐపీఎల్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. రెండు కోట్ల బేస్ ప్రైజ్‌తో అతను వేలానికి సిద్ధంగా ఉండే. కానీ అతను అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు.

## వన్డేలలో భారీ ఛేజింగ్.. భారత్, ఇంగ్లండ్ రికార్డులను బ్రేక్ చేసిన నెదర్లాండ్స్



డండీ: వన్డే క్రికెట్ లో భారత్, ఇంగ్లాండ్ జట్ల రికార్డులను నెదర్లాండ్స్ జట్టు బద్దలు కొట్టింది. ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ లీగ్ 2లో గురువారం (జూన్ 12) స్కాట్లాండ్‌పై 370 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి నెదర్లాండ్స్ చరిత్ర సృష్టించింది. వన్డేల చరిత్రలో ఇది మూడవ అత్యధిక విజయవంతమైన ఛేజింగ్‌గా నిలిచింది. 2013లో జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ఆస్ట్రేలియాపై 360 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన భారత్, వెస్టిండీస్ పై 361 పరుగుల టార్గెట్ ను సాధించిన ఇంగ్లాండ్ రికార్డులను నెదర్లాండ్స్ బ్రేక్ చేసింది.డండీలోని ఫోర్తిల్‌లో స్కాట్లాండ్ బ్యాట్స్‌మన్ జార్జ్ మున్సే కేవలం 150 బంతుల్లో 14 ఫోర్లు, 11 సిక్సర్లతో 191 పరుగుల రికార్డు స్కోరు చేశాడు. దీంతో ఆ జట్టు 50 ఓవర్లలో 369 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే రికార్డు విజయం సాధించింది. నెదర్లాండ్స్ 300 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి.

# వైన్, విస్కీ, రమ్, బీర్ లో మీరు ఏది తీసుకుంటున్నారు?



సంతోషకరమైన క్షణాలను జరుపుకునే సమయంలో ఒక్క భారతదేశమనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మద్యాన్ని తీసుకుంటారు. కొందరైతే ప్రతిరోజు క్రమం తపపకుండా తీసుకుంటారు. మందు కొట్టడాన్ని కంపెనీ అని చెబుతూ ఇష్టమైన క్షణాన్ని ఎంచుకుంటారు. ఆల్కహాల్ కు సంబంధించి మనదగ్గర విస్కీ, బ్రాందీ, రమ్, వైన్, జిన్, బీర్.. ఇలా విభిన్న రుచుల్లో దొరుకుతాయి. ప్రతి ఒక్కరూ తమ అభిరుచులను బట్టి ఇష్టమైనవాటిని తీసుకుంటుంటారు. అతి కొద్దిమంది మాత్రమే వీటిని తీసుకునేముందు కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకుంటారు. రెడ్ వైన్ లో 14 శాతం వైన్, రమ్, విస్కీ బీర్‌లలో ఏది అత్యంత హానికరమో తెలుసుకుందాం. మద్యం సేవించని చాలా మందికి కూడా దాని గురించి ఏమీ తెలియదు. వైన్ ఒక రకమైన పులియబెట్టిన ద్రాక్ష రసం. నలుపు, ఎరుపు ద్రాక్ష నుండి తయారు చేస్తారు. రెండు వారాలపాటు ఓక్ బారెల్స్ లో పిండిచేసిన ద్రాక్షను పులియబెట్టడంద్వారా రెడ్ వైన్ తయారవుతుంది. తర్వాత ఓక్ బారెల్స్ లో పరిపక్వం చెందుతుంది. రెడ్ వైన్ లో 14 శాతం ఆల్కహాల్ ఉంటుంది. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు । అభ్యర్థులు । ఎన్నికల తేదీలు యాదాద్రి ఆలయ హుండీకి భారీ ఆదాయం.! రమ్ లో 60 నుంచి 70 శాతం విస్కీలో 30% నుండి 65% వరకు అధిక ఆల్కహాల్ ఉంటుంది. విభిన్నమైన ఆల్కహాల్ కంటెంట్ తో ఇది అందుబాటులో ఉంటుంది. గోధుమ, బార్లీని ప్రత్యేక పద్ధతిలో పులియబెట్టి చేస్తారు. కిణ్వ ప్రక్రియ తర్వాత వోట్ పీపాల్లో కొంతకాలం ఉంచుతారు. బీరు చాలా తక్కువ ప్రమాదం. పండ్లు, ధాన్యం రసాలను వాడతారు. తక్కువ ఆల్కహాల్ ఉంటుంది. నాలుగు శాతం నుంచి ఎనిమిది శాతం లోపు ఉంటుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలామంది రమ్ ను ఇష్టపడతారు. పులియబెట్టిన చెరకు, మొదలైనవాటితో తయారుచేస్తారు. ఇందులో కూడా తక్కువ ఆల్కహాల్ ఉంటుంది. ఆల్కహాల్ కంటెంట్ 60 నుంచి 70 శాతంగా ఉంటుంది. అయితే ఆల్కహాల్ శాతం తక్కువగా ఉందికదా అని బీరు, వైన్ లాంటివి తీసుకోవడం కూడా ఆరోగ్యానికి హానికరం. ఈ వార్త కేవలం వాటిల్లో ఉండే ఆల్కహాల్ శాతం గురించి రీడర్లు తెలుసుకుంటారనే ఉద్దేశంతోనే ఇవ్వడం జరిగింది.

# 6 గంటలు కంటే తక్కువ నిద్రిస్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త

రోజుకు మీరు ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? పగలు ఎన్ని గంటలు? రాత్రి ఎన్ని గంటలు? కనీసం ఆరు గంటలైన నిద్రపోతున్నారా? లేదంటే.. మీ హెల్త్ డేంజర్ జోన్ లో ఉన్నట్టే. అవును. ఇది నిజమేనని ఓ అధ్యయనం వెల్లడించింది. నిద్ర తక్కువ పోవడం వల్ల కలిగే నష్టాలు: అలసట: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరం అలసిపోతుంది, శక్తి లేకపోవడం, ఏకాగ్రత మందగించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు వస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు । అభ్యర్థులు । ఎన్నికల తేదీలు వైసీపీ పెద్దాయనకు ఎంత మెజారిటీ, ఆ మండలాల్లో వాషౌట్ ?, చంద్రబాబు స్కెచ్ తో ! బరువు పెరగడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది, దీని వల్ల బరువు పెరగడం, జీవక్రియ మందగించడం వంటి సమస్యలు వస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తి తగ్గుతుంది, దీని వల్ల జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులు సులభంగా సోకే అవకాశం ఉంది. గుండె జబ్బులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల గుండె జబ్బుల వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మధుమేహం: నిద్ర తక్కువగా పోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక రక్తపోటు: నిద్ర తక్కువగా పోవడం వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. పుట్టుకతో వచ్చే లోపాలు: గర్భిణీ స్త్రీలు నిద్ర తక్కువగా పోతే పుట్టుకతో వచ్చే లోపాలు కలిగిన పిల్లలను కనడానికి అవకాశం ఉంది. మానసిక నష్టాలు: నిద్ర తక్కువగా పోవడం వల్ల ఆందోళన, ఒత్తిడి పెరుగుతాయి. విచారం: నిద్ర తక్కువగా పోవడం వల్ల విచారం, నిరాశ వంటి మానసిక సమస్యలు వస్తాయి. జ్ఞాపకశక్తి లోపం: నిద్ర తక్కువగా పోవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది: నిద్ర తక్కువగా పోవడం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. మానసిక స్థితి మార్పులు: నిద్ర తక్కువగా పోవడం వల్ల మానసిక స్థితిలో మార్పులు రావచ్చు, కోపం, చిరాకు పెరగడం వంటివి జరుగుతాయి. సామాజిక నష్టాలు: పనితీరు తగ్గడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల పనితీరు దెబ్బతింటుంది, పొరపాట్లు చేసే అవకాశం పెరుగుతుంది. ఫలితాలకు ముందు టీడీపీ అభ్యర్థికి బిగ్ షాక్ ంటలవతీబితిబవఎవనిబి ప్రమాదాలు: నిద్ర తక్కువగా పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది, ముఖ్యంగా వాహన ప్రమాదాలు. సంబంధాలు దెబ్బతినడం: నిద్ర తక్కువగా పోవడం వల్ల చిరాకు, కోపం పెరగుతాయి. నిద్ర తక్కువగా పోవడం వల్ల కలిగే నష్టాలను నివారించడానికి చిట్కాలు: ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోయి, ఒకే సమయానికి లేవడానికి ప్రయత్నించండి. పడుకోవడానికి ముందు కనీసం ఒక గంట ముందుగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఆపివేయండి.పడుకోవడానికి ముందు కాఫీ, ఆల్కహాల్ వంటి ఉద్దీపకాలను తీసుకోవడం మానుకోండి. నిద్రపోయే గది చీకటిగా, నిశ్శబ్దంగా, చల్లగా ఉండేలా చూసుకోండి.



# మామిడిపండులా మీ చర్మం కూడా మెరిసిపోవాలంటే మామిడిపండు ఇలా ఉపయోగించండి

వేసవిలో మామిడి పండ్ల రుచిని ఆస్వాదించడానికి ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్లో ఎక్కడ చూసినా మామిడి పండ్లు నోరూరిస్తూ కనబడుతున్నాయి. మామిడి పండ్లను నేరుగా తిని ఆస్వాదించడం ఒక ఎత్తు అయితే వాటిని వివిధ రకాలుగా వండి తినడం మరో ఎత్తు. ఉదాహరణకు షర్బత్ నుండి ఐస్ క్రీం వరకు, పుడ్డింగ్ నుండి స్వీట్స్ వరకు - మామిడి పండ్లను వివిధ రుచికరమైన వంటకాలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఆతిజీఎవబివబ 90 రోజుల్లో మధుమేహం మటుమాయం చైనా వైద్యుల అద్భుత ఘనత.. కొత్త వైద్య చికిత్స..!! మామిడికాయ ముక్కను నోట్లో పెట్టుకోగానే మనస్సు ఆహ్లాదకరంగా మారుతుంది. కానీ మామిడి మనస్సు మరియు ఆత్మను జాగ్రత్తగా చూసుకోవడమే కాకుండా, చర్మాన్ని కూడా జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. పండిన మామిడితో చర్మ సంరక్షణ చాలామందికి కొత్తగా అనిపించవచ్చు. అయితే వేసవిలో చర్మ సమస్యలకు చాలా సింపుల్ సొల్యూషన్స్ మామిడిపండులో దాగి ఉన్నాయి. ఏవైనా చర్మ సమస్యలు, మామిడిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం. ఈ 5 తేదీల్లో పుట్టిన వారు చాలా కోపిష్టులు.. చాలా ప్రమాదకరమైన వ్యక్తులు...! పదే పది నిముషాల్లో టేస్టీ క్రిస్పీగా ఆంధ్రా ఫిష్ ఫ్రై రెడీ.. గ్లోయింగ్ స్కిన్ కోసం ఒక్కొక్కరి చర్మం ఒక్కో విధంగా ఉంటుంది. చర్ రకాన్ని బట్టి ప్యాక్ వేసుకోవచ్చు. అయితే చర్మం ఎలా ఉన్నా ప్రతి ఒక్కరూ కోరుకునే చర్మ సంరక్షణ మాత్రమే. చర్మం మెరుస్తూ ఉండాలని కోరుకుంటారు. మరి చర్మ మెరుస్తూ ఉండాలంటే ఈ ప్యాక్ వేసుకోవాలి. ఎలా ఉపయోగించాలి? ఈ ప్యాక్ చేయడానికి, 1 పండిన మామిడి, 1 చెంచా పెరుగు మరియు 3 చెంచాల ముల్తానీ మిట్టిని తీసుకొని బాగా మిక్స్ చేయండి. మీ ముఖాన్ని శుభ్రం చేసి ప్యాక్ వేయండి. దీన్ని 20 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై ప్యాక్‌ను కడగాలి. స్కిన్ టాన్ తొలగించడానికి ఈ 5 తేదీల్లో పుట్టిన వారు చాలా కోపిష్టులు.. చాలా ప్రమాదకరమైన వ్యక్తులు.! వేసవిలో చర్మానికి టాన్ అతిపెద్ద శత్రువు. ఒక్కసారి బయట ఎండలో ఉంటే చర్మం మాడిపోతుంది. నల్లగా మారుతుంది. కాలిన గాయాలను తొలగించుకోవడానికి చాలా మంది మళ్లీ పార్లర్‌కు వెళతారు. లేదా వివిధ సౌందర్య సాధనాలను ఉపయోగిస్తారు. ప్రత్యేకించి ప్రయోజనం




లేదు. అలాంటప్పుడు మామిడితో చేసిన ప్యాక్ చర్మానికి రక్షణ కల్పిస్తుంది. 4 టేబుల్ స్పూన్ల మామిడి పండు గుజ్జు, 2 టేబుల్ స్పూన్ల శెనగపిండి, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు 1 టేబుల్ స్పూన్ పుల్లని పెరుగు- ఇవే పదార్థాలు. ఈ సమయంలో, ప్రతి పదార్థాన్ని ఒక గిన్నెలో తీసుకుని కలపండి మరియు శరీరంలోని వడదెబ్బ తగిలిన భాగంలో అప్లై చేయండి. పొడిగా ఉన్నప్పుడు కడగాలి. ఉత్తమ ప్రయోజనాలను పొందడానికి వారానికి 2 సార్లు ఉపయోగించండి. భారత్‌లో పెరిగిపోతున్న క్యాన్సర్ కేసులు..! ప్రధాన కేసులు అవే..! పొడి చర్మం కోసం వేసవిలో విపరీతంగా చెమటలు పడుతాయి కాబట్టి ఎన్ని రకాల డ్రింక్స్ తాగినా శరీరంలో నీటి కొరత ఎక్కువగానే ఉంటుంది. దాంతో డీహైడ్రేషన్ అయ్యి అక్కడి నుంచి చర్మం పొడిబారుతుంది. మామిడితో చేసిన ఫేస్ ప్యాక్ తో డ్రై స్కిన్ చికిత్స పొందవచ్చు. ఎలా చేయాలి? పండిన మామిడికాయ ముక్కలు, కొద్దిగా మెత్తని అవకాడో మరియు 2 టీస్పూన్ల తేనె కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖం, గొంతు క్రింద, మెడకు రాసి కాసేపు ఆగి కడిగేస్తే చర్మం మృదువుగా మారుతుంది. అకాల వృద్ధాప్యాన్ని నివారించడానికి చిన్న వయస్సులో, వివిధ కారణాల వల్ల చర్మంపై వయస్సు గుర్తులు కనిపిస్తాయి. ఇది ప్రధానంగా రోజువారీ జీవితంలో కొన్ని అలవాట్ల కారణంగా ఉంటుంది. కానీ కారణం ఏదైనా మామిడిపండ్లలోనే పరిష్కారం దాగి ఉంది. ఎలా ఉపయోగించాలి? 2 టేబుల్ స్పూన్ల మామిడి డికాక్షన్‌తో గుడ్డులోని తెల్లసొనను కలిపి ప్యాక్‌ను తయారు చేయండి. ఆ తర్వాత చర్మానికి అప్లై చేసి కాసేపు ఆగి కడిగేయాలి. అప్పుడప్పుడు వాడటం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. సెన్సిటివ్ స్కిన్ కోసం ప్రతి ఒక్కరూ తమ చర్మం నునుపుగా సున్నితంగా ఉండాలని కోరుకుంటారు. అలాంటి వారికోసం ఈ రెమెడీ బాగా పనిచేస్తుంది. ఎలా ఉపయోగించాలి? 1 పండిన మామిడికాయను కట్ చేసి గుజ్జు తీయ్యండి. అందులో 2 చెంచాల ముల్తానీ మిట్టి మరియు 2 చెంచాల రోజ్ వాటర్ కలపండి. పేస్ట్ తయారు చేసిన తర్వాత అందులో 2 స్పూన్ల పెరుగు కలపాలి. ముఖానికి మాస్క్‌ను అప్లై చేసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత చల్లటి నీటితో కడగాలి. మామిడి ఫేస్ మాస్క్ చర్మానికి ఎలా ఉపయోగపడుతుంది? మామిడిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి మీ చర్మాన్ని హానికరమైన పొగ కిరణాల నుండి కాపాడతాయి. దీనితో పాటు, ఇందులో ఉండే సారం కొల్లాజెన్ దెబ్బతినకుండా కూడా నివారిస్తుంది. కొల్లాజెన్ అనేది మీ చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడే ప్రోటీన్.

# ఆరోగ్యకరమైన చర్మ చిట్కాలు: మీరు అందంగా మెరిసిపోవాలంటే నిపుణులు చెప్పినట్లు ఇలా చేయండి

అందమైన, మెరిసే చర్మం మన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా మంచి మొత్తం ఆరోగ్యాన్ని ప్రతిబింబిస్తుంది. అయినప్పటికీ, చర్మం కాంతివంతంగా చేయడానికి కృషి, శ్రద్ధ మరియు స్థిరత్వం అవసరం. చర్మం రంగు మెరుగురుచుకోవడానికి, సన్ ట్యాన్ నివారించడానికి అనేక రెమెడీస్ కోసం మనం అన్వేషిస్తాము. పోషకాహారం, ఒత్తిడి నిర్వహణ మరియు చర్మ సంరక్షణ నియమాల పాత్ర గురించి చర్చిస్తూ, ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని ఎలా సమర్థవంతంగా సాధించాలి మరియు నిర్వహించాలి అని ఇక్కడ తెలుసుకోండి. మలం దానం చెయ్యండి, కష్టపడకుండా కోటీశ్వరులు అయిపోండి, షరతులు వర్తిస్తాయి ఆరోగ్యకరమైన చర్మ కోసం చిట్కాలు స్కిన్ హెల్త్ బేసిక్స్ ఆరోగ్యకరమైన చర్మాన్ని సాధించడం కోసం నిర్దిష్ట చిట్కాలను పాటించే ముందు, అందుకు దినచర్యలో తీసుకోవల్సిన కొన్ని నియమాలు మరియు అందుకు కావాల్సిన పదార్థాల గురించి తెలుసుకోవాలి ఆతిజీఎవబివబ 90 రోజుల్లో మధుమేహం మటుమాయం చైనా వైద్యుల అద్భుత ఘనత.. కొత్త వైద్య చికిత్స..!! చర్మ సంరక్షణ దినచర్య యొక్క ప్రాముఖ్యత మీ చర్మాన్ని శుభ్రంగా, స్పష్టంగా మరియు భద్రంగా ఉంచుకోవడానికి స్థిరమైన మరియు చక్కటి గుండ్రని చర్మ సంరక్షణ దినచర్య చాలా కీలకం. రోజువారీ చర్మ సంరక్షణలో మూడు ప్రాథమిక దశలు క్లెన్సింగ్, టోనింగ్ మరియు మాయిశ్చరైజింగ్. శుభ్రపరచడం వచ్చే నెలలో శని తిరోగమనం ఈ రాశుల వారికి 5 నెలల పాటు కష్టాలు తప్పవు..జాగ్రత్తగా ఉండండి..పరిహారాలు చేసుకోండి క్లెన్సింగ్ చర్మం నుండి మురికి, మేకప్, అదనపు నూనె మరియు మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. చికాకు లేదా ఎక్కువ ఎండబెట్టడాన్ని నివారించడానికి మీ చర్మ రకానికి తగిన సున్నితమైన క్లెన్సర్‌ను ఉపయోగించడం చాలా అవసరం. సమతుల్యతను పునరుద్ధరించడానికి, రంధ్రాలను బిగించి, అదనపు ఆర్ద్రీకరణను అందించడంలో సహాయపడుతుంది. ఆల్కహాల్ లేని మరియు చమోమిలే లేదా గ్రీన్ టీ వంటి ఓదార్పు పదార్థాలను కలిగి ఉండే టోనర్‌ని ఎంచుకోవాలని నిర్ధారించుకోండి. మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజింగ్ చర్మం యొక్క ఆర్ద్రీకరణ స్థాయిలను నిర్వహిస్తుంది, పొడి మరియు ఫ్లాకీనెస్ తగ్గిస్తుంది. మీ చర్మ రకానికి సరిపోయే మాయిశ్చరైజర్‌ను ఉపయోగించడం చాలా కీలకం, పగటిపూట ఉపయోగించడం కోసం ూఖఈ రక్షణను జోడించడం మంచిది. గుర్తుంచుకోండి, బాగా సమతుల్య చర్మ సంరక్షణ దినచర్య ఆరోగ్యకరమైన చర్మ పనితీరును ప్రోత్సహించడంలో మరియు మొటిమలు, పొడిబారడం మరియు వృద్ధాప్య సంకేతాల వంటి సాధారణ చర్మ సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడవచ్చు. ఆరోగ్యకరమైన చర్మం కోసం చిట్కాలు 1. సూర్య రక్షణ వ్యూహం సూర్యుని వల్ల కలిగే హాని నుండి మీ చర్మాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ సూర్యరశ్మి త్వరగా వృద్ధాప్యం, వడదెబ్బ మరియు చర్మ క్యాన్సర్‌కు కూడా దారితీస్తుంది. అందుకోసం సన్‌స్క్రీన్‌లను ఉపయోగించాలి. జుం మరియు జుః కిరణాల నుండి రక్షణను నిర్ధారిస్తూ, కనీసం 30 ూఖఈతో విస్తృత-స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ను ఎంచుకోండి. . ఆరుబయట సమయం గడుపుతున్నప్పుడు గట్టిగా నేసిన, పొడవాటి చేతుల చొక్కాలు, పొడవాటి ప్యాంట్‌లు మరియు వెడల్పుగా ఉండే టోపీలను ఎంచుకోండి. అదనపు అతినీలలోహిత రక్షణను అందించే ప్రత్యేక సూర్య-రక్షణ దుస్తులలో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించండి. పీక్ అవర్స్‌లో ఎండను నివారించడం . జుం రేడియేషన్ ఎక్కువగా ఉండే సమయాల్లో, సాధారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ప్రత్యక్ష సూర్యకాంతి నుండి దూరంగా ఉండండి. 2. ధూమపానం మానేయడం ధూమపానం చర్మ ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది, ఇది అకాల వృద్ధాప్యం, ముడతలు మరియు చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ధూమపానం రక్త నాళాలను తగ్గించడం ద్వారా చర్మానికి రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది, ఫలితంగా పాలిపోయిన రంగు వస్తుంది మరియు చర్మానికి అవసరమైన పోషకాలు మరియు ఆక్సిజన్‌ను అందకుండా చేస్తుంది. 3. చర్మ సంరక్షణ నియమావళి మీ చర్మ రకానికి అనుగుణంగా స్థిరమైన మరియు తగిన చర్మ సంరక్షణ దినచర్యను ఏర్పాటు చేసుకోవడం ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. చర్మంపై సహజ నూనెలు లేకుండా మురికి, మలినాలను మరియు మేకప్‌ను తొలగించడానికి మీ చర్మ రకానికి తగిన సున్నితమైన, రాపిడి లేని క్లెన్సర్‌లను ఉపయోగించండి. తేమ స్థాయిలను నిర్వహించడానికి మరియు చర్మ అవరోధాన్ని రక్షించడానికి మీ చర్మ రకానికి సరైన మాయిశ్చరైజర్‌ను వర్తించండి. చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి మరియు కణాల పునరుద్ధరణను ప్రోత్సహించడానికి వారానికి ఒకటి లేదా రెండుసార్లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయండి. అతిగా ఎక్స్‌ఫోలియేట్ కాకుండా జాగ్రత్త వహించండి, ఇది చికాకు మరియు అధిక చమురు ఉత్పత్తికి కారణమవుతుంది. కఠినమైన రసాయనాలు, సింథటిక్ సువాసనలు మరియు చర్మాన్ని తీవ్రతరం చేసే చికాకులు లేని చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఎంచుకోండి. 4. ఆహారం మరియు చర్మ ఆరోగ్యం ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవడంలో సమతుల్యమైన, పోషకాలు అధికంగా ఉండే ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సరైన ఆర్ద్రీకరణ మరియు యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్ మూలాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారం చర్మ నాణ్యత మరియు రూపాన్ని మెరుగుపరుస్తుంది. చర్మం ఆర్ద్రీకరణకు, చర్మ స్థితిస్థాపకత మరియు మృదుత్వాన్ని నిర్వహించడానికి మరియు పొడిని తగ్గించడానికి తగినంత నీరు తీసుకోవడం చాలా ముఖ్యం. పండ్లు మరియు కూరగాయలు వంటి చర్మాన్ని హైడ్రేటింగ్ చేసే ఆహారాలతో పాటు రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు త్రాగాలని లక్ష్యంగా పెట్టుకోండి. బెర్రీలు, ముదురు ఆకుకూరలు మరియు గింజలు వంటి యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే ఆహారాలు చర్మం దెబ్బతినడానికి మరియు వృద్ధాప్య ప్రక్రియకు దోహదపడే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోండి ఎందుకంటే ఇది చర్మ ఆరోగ్యాన్ని మరియు సహజమైన మెరుపును మెరుగుపరచడానికి ప్రతిపాదించబడింది. 5. ఒత్తిడి నిర్వహణ ఒత్తిడి చర్మ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది, ఇప్పటికే ఉన్న చర్మ పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తుంది మరియు చర్మ సున్నితత్వం మరియు విరేచనాలకు కారణమవుతుంది. పెరిగిన ఒత్తిడి స్థాయిలు హార్మోన్ అసమతుల్యతను ప్రేరేపిస్తాయి, ఇది చమురు ఉత్పత్తి, వాపు మరియు బలహీనమైన చర్మ అవరోధ పనితీరుకు దారితీస్తుంది. మీరు ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రయత్నించే మార్గాలను మేము క్రింద వివరించాము. మీ దినచర్యలో మెడిటేషన్, మైండ్‌ఫుల్‌నెస్, యోగా లేదా లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను చేర్చండి. రెగ్యులర్ శారీరక శ్రమ చర్మ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగి ఉంది, వీటిలో ఒత్తిడి స్థాయిలు తగ్గడం, రక్త ప్రసరణ మెరుగుపరచడం మరియు యాంటీఆక్సిడెంట్ రక్షణను ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి. చర్మాన్ని పోషించే జీవనశైలి అలవాట్లు : మీ చర్మ సంరక్షణ దినచర్యతో పాటు, సరైన చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను అనుసరించండి. చర్మ పునరుత్పత్తి, వైద్యం మరియు మొత్తం ఆరోగ్యానికి తగినంత నిద్ర కీలకం. రాత్రికి కనీసం ఏడు గంటల నాణ్యమైన నిద్రను లక్ష్యంగా పెట్టుకోండి. రెగ్యులర్ శారీరక శ్రమ ఒత్తిడి స్థాయిలను తగ్గించడమే కాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి యాంటీఆక్సిడెంట్ రక్షణకు మద్దతు ఇస్తుంది. పరిశుభ్రత క్రమం తప్పకుండా స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం, మీ వ్యక్తిగత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మరియు మీ బెడ్ లినెన్‌లను తరచుగా మార్చడం ద్వారా సరైన వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి. ప్రత్యేక చర్మ అవసరాల కోసం చర్మ సంరక్షణ చిట్కాలు ప్రతి ఒక్కరి చర్మం ప్రత్యేకంగా ఉంటుంది మరియు వయస్సు, చర్మ పరిస్థితి లేదా వ్యక్తిగత ప్రాధాన్యతలు వంటి అంశాలపై ఆధారపడి ప్రత్యేక చర్మ అవసరాలు తలెత్తవచ్చు. ఈ నిర్దిష్ట ఆందోళనలను పరిష్కరించడానికి క్రింది కొన్ని ఉపయోగకరమైన చిట్కాలు ఉన్నాయి. 1. వృద్ధాప్య చర్మం వయస్సుతో పాటు, చక్కటి గీతలు, ముడతలు మరియు దృఢత్వం కోల్పోవడాన్ని ఎదుర్కోవడం సవాలుగా మారుతుంది. రెటినోల్ మరియు విటమిన్ సి వంటి పదార్థాలను కలిగి ఉన్న ఉత్పత్తులను ఉపయోగించండి, ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి మరియు ముడుతలను తగ్గిస్తాయి. అలాగే, స్థిరమైన సూర్య రక్షణను నిర్ధారించుకోండి. 2. మొటిమలు వచ్చే చర్మం తరచుగా మొటిమలు విరిగిపోవడాన్ని అనుభవించే వ్యక్తుల కోసం, రంధ్రాలను మూసుకుపోని నాన్-కామెడోజెనిక్ ఉత్పత్తులను ఎంచుకోండి. మొటిమలు కలిగించే బ్యాక్టీరియాను ఎదుర్కోవడానికి సాలిసిలిక్ యాసిడ్ లేదా బెంజాయిల్ పెరాక్సైడ్ వంటి లక్ష్య చికిత్సను ఉపయోగించండి. 3. సున్నితమైన చర్మం సున్నితమైన చర్మం ఉన్నవారు చికాకు లేదా ఎరుపును కలిగించే సున్నితమైన, సువాసన లేని ఉత్పత్తులను ఎంచుకోవాలి. కొద్దిపాటి చర్మ సంరక్షణ దినచర్యను అనుసరించండి మరియు కొత్త ఉత్పత్తులను ఉపయోగించే ముందు వాటి కోసం ప్యాచ్ టెస్ట్ చేయండి









# థియేటర్లలో రాజాసాబ్ టీజర్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ డైరెక్టర్ మారుతి కాంబోలో వస్తున్న క్రేజీ మూవీ 'ద రాజాసాబ్' . కామెడీ, హారర్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ మూవీ షూటింగ్ అప్పుడెప్పుడో మొదలైంది. మధ్యలో ప్రభాస్ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో ఆలస్యం అవుతూ వచ్చింది. దీంతో ఈ సినిమా కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. మధ్య మధ్యలో వదిలిన ఫస్ట్ పోస్టర్, పిక్స్.. అంచనాలను పీక్స్ కు తీసుకెళ్లాయి. ఆ తర్వాత ఈ మూవీ నుంచి పెద్దగా అప్డేట్స్ ఏవీ లేవు. దీంతో అభిమానులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. అయితే తాజాగా వారి ఎదురుచూపులు ఫలించబోతున్నాయి. సోషల్ మీడియాలో ఈ చిత్రం గురించి ఇప్పటికే భారీ బజ్ నడుస్తోంది. టీజర్ విడుదల కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల దర్శకుడు మారుతి చిత్రానికి సంబంధించిన ఓ ఆకర్షణీయమైన పోస్టర్‌ను షేర్ చేసి, హ్యాపీ న్యూస్ రాబోతోందన్న హింట్ ఇచ్చారు . అయితే అదేంటో ఫైనల్లీ తెలిసిపోయింది. ఈ సినిమా టీజర్ అతి త్వరలోనే బయటకు వదలబోతున్నారు '

ద రాజాసాబ్' టీజర్ 2025 జూన్ 16న రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో అభిమానులు ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఇదే కాదు.. మరో క్రేజీ న్యూస్ కూడా ఉంది. ఈ టీజర్ యూట్యూబ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని థియేటర్లలో కూడా రిలీజ్ అవుతుంది. థియేటర్ల జాబితాను త్వరలోనే ప్రకటించబోతున్నారు.మరోవైపు అజీజ్‌నగర్ సెట్ (ఏళితిళినిజీణజీతీ బవబి) లో టీజర్ లాంచ్ కోసం గ్రాండ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం ' ద రాజాసాబ్' మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఈ సినిమా 2025 డిసెంబర్ 5న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది.



# అల్లుడి నిర్మాణంలో మావయ్య మూవీ..



అల్లుడి నిర్మాణంలో మావయ్య మూవీ.. ఇప్పుడు టాలీవుడ్ సినీ వర్గాల్లో ఇదే హాట్ టాపిక్ గా మారింది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సినిమాను రూపొందించనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. రీసెంట్ గా పవన్ నిర్మాణంలో చరణ్ మూవీ ఉంటుందని టాక్ రాగా.. ఇప్పుడు చిరు- బన్నీ ప్రాజెక్ట్ కోసం వార్తలు వినిపిస్తున్నాయి. అయితే చిరు హీరోగా అల్లు అర్జున్ నిర్మాతగా తెరకెక్కే సినిమా కోసం రంగం సిద్ధమవుతున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై ఆ మూవీ రూపొందుతుందని టాక్ వినిపిస్తోంది. కోలీవుడ్ కు చెందిన ఓ ప్రముఖ డైరెక్టర్.. మెగాస్టార్- ఐకాన్ స్టార్ ప్రాజెక్ట్ కు దర్శకత్వం వహించనున్నారని ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. ఆ దర్శకుడు ఎవరో తెలియక పోయినా.. మూవీ మాత్రం యాక్షన్ డ్రామా జోనర్ లో తెరకెక్కుతుందని తెలుస్తోంది. చిరంజీవి ఇమేజ్ కు తగ్గట్టుగా సామాజిక సందేశంతో కూడిన స్టోరీతో సినిమా రూపొందనుందని సమాచారం. గీతా ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అర్జున్ నిర్మాతగా డెబ్యూ మూవీ ఇదే కావడంతో ఇప్పుడు ఆ విషయం హాట్ టాపిక్ గా మారింది. ఇందులో నిజమెంతో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. నెటిజన్లు, సినీ ప్రియులు, అభిమానులు రెస్పాండ్ అవుతున్నారు. నెవ్వర్ బిఫోర్ కాంబినేషన్ అని చెబుతున్నారు. అనుకున్నట్లు ప్రాజెక్ట్ ఓకే అయితే.. ఫ్యాన్స్ కు పండగేనని కామెంట్లు పెడుతున్నారు. దానిపై చిరు టీమ్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇక చిరంజీవి, అల్లు అర్జున్ సినిమాల విషయానికొస్తే.. ఇప్పుడు ఇద్దరూ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. సోషియో ఫాంటసీ జోనర్ లో రూపొందుతున్న విశ్వంభర మూవీని ఇప్పటికే కంప్లీట్ చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా.. త్వరలోనే సినిమా రిలీజ్ కానుంది. ఇప్పుడు ఆయన అనిల్ రావిపూడితో వర్క్ చేస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందనున్న ఆ సినిమా షూటింగ్.. ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. వచ్చే సంక్రాంతికి మూవీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు, పుష్ప-2తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అల్లు అర్జున్.. ఇప్పుడు కోలీవుడ్ డైరెక్టర్ అట్లీతో వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా.. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.




# ఇండస్ట్రీపై ఆ బాధ్యత ఉంది



జూన్ 14న జరగబోయే ఈ అవార్డుల కార్యక్రమాన్ని సక్సెస్ చేయాల్సిన బాధ్యత సినీ ఇండస్ట్రీపై ఉందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా సినిమాలకు సంబంధించిన అవార్డులను ప్రదానం చేయడం మానేసింది. గత 14 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించింది లేదు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని మళ్లీ పునరుద్ధరించి తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డులను రీసెంట్ గానే అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. 2024 లో రిలీజైన సినిమాలతో పాటూ 2014 నుంచి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమాల్లో బెస్ట్ సినిమాలను సెలెక్ట్ చేసి అందులో భాగంగా వివిధ విభాగాల్లో విజేతలను కూడా ప్రకటించారు. జూన్ 14న హైదరాబాద్ లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రతిభను గుర్తించి అవార్డులతో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద టాలీవుడ్ తారలతో పాటూ తెలుగు సినిమా ప్రేక్షకులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ అవార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ గా ఓ జ్యూరీని కూడా ఏర్పాటు చేసింది. జూన్ 14న జరగబోయే ఈ అవార్డుల కార్యక్రమాన్ని సక్సెస్ చేయాల్సిన బాధ్యత సినీ ఇండస్ట్రీపై ఉందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు అన్నారు. జూన్ 14న జరిగే ఈ కార్యక్రమం ఐ అండ్ పీఆర్ ద్వారా లైవ్ లో ప్రసారం కానుందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఈ ఈవెంట్ రీచ్ అవాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఈ వేడుకను నిర్వహిస్తుందని, 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డుల వేడుకను నిర్వహించనుందని, టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ వేడుకకు అందరూ హాజరవాలని ఆయన కోరారు. 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సినీ వేడుక కావడంతో తెలుగు తారలంతా ఈ ఈవెంట్ కు హాజరవడం ఖాయం.

# యాంకర్ కమ్ హీరో నెక్ట్స్ స్టెప్ ఏంటి..?



బుల్లితెర మీద సక్సెస్ ఫుల్ మేల్ యాంకర్ గా సూపర్ క్రేజ్ తెచ్చుకున్న ప్రదీప్ మాచిరాజు తన సినిమా కల నెరవేర్చుకునేందుకు అడపాదడపా ప్రయత్నాలు చేస్తాడు. ఓ పక్క షోలు చేస్తూ ఒక ఆరు నెలలు గ్యాప్ ఇచ్చి అలా వెళ్లి ఒక సినిమా చేసి ప్రేక్షకులను మెప్పించి మళ్లీ వచ్చి స్మాల్ స్క్రీన్ పై సందడి చేస్తాడు. ప్రదీప్ యాంకర్ గా బిజీ అవ్వకముందు సినిమాల్లో సైడ్ రోల్స్ చేశాడు. ఐతే బుల్లితెర మీద తనకంటూ ఒక స్టార్ ఇమేజ్ వచ్చాక ఆ రోల్స్ వచ్చినా కాదనేశాడు. ఇక హీరోగా 30 రోజుల్లో ప్రేమించడం ఎలా సినిమా చేసిన ప్రదీప్ ఆ సినిమాతో సక్సెస్ అందుకున్నాడు. మున్నా డైరెక్షన్లో తెరకెక్కిన ఆ సినిమాకు అనూప్ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకు హైలెట్ గా నిలిచింది. ఫలితంగా సినిమా సక్సెస్ అయ్యి హీరోగా ప్రదీప్ కి మంచి మార్కులు పడేసింది. ఆ సినిమా సక్సెస్ ఐనా కూడా ప్రదీప్ మళ్లీ కొన్నాళ్లు స్మాల్ స్క్రీన్ కే పరిమితం అయ్యాడు. హీరోగా మరో ఛాన్స్ రాలేదా లేక తనే కావాలని గ్యాప్ తీసుకున్నాడా అన్నది తెలియదు కానీ ప్రదీప్ వెయిట్ చేసి చేసి ఫైనల్ గా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమా చేశాడు. ఆ సినిమా ఈమధ్యనే రిలీజై పర్వాలేదనిపించింది. సినిమా కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా ప్రదీప్ ప్రయత్నం అతన్ని ఇష్టపడే వారికి కొంత మెప్పించిందని చెప్పొచ్చు. ఈ సినిమాలో మరో బుల్లితెర తార దీపిక పిల్లి హీరోయిన్ గా నటించడం ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఐతే ప్రదీప్ రెండో సినిమా అటెంప్ట్ కూడా అయ్యింది నెక్ట్స్ ఏం చేస్తాడు. థర్డ్ సినిమాను వెంటనే చేస్తాడా లేదా మళ్లీ బౌన్స్ బ్యాక్ టు స్మాల్ స్క్రీన్ అంటాడా అన్నది తెలియాల్సి ఉంది. ఇలా ఒక సినిమా చేసి గ్యాప్ ఇచ్చి మరో సినిమా చేయడం వల్ల ప్రదీప్ కి ఎలాంటి ఉపయోగం ఉండదు. తను హీరోగా సెటిల్ అవ్వాలని ఫిక్స్ ఐతే మాత్రం ఎలాగు బుల్లితెర మీద తనకు ఒక మంచి క్రేజ్ ఉంది కాబట్టి హీరోగానే ప్రయత్నాలు చేస్తే బెటర్ అని చెప్పొచ్చు. ఐతే ప్రదీప్ మాత్రం ఇంకా ఏది కచ్చితంగా నిర్ణయం తీసుకున్నట్టు లేదు. అందుకే అటు సినిమాలు ఇటు బుల్లితెర మీద కనిపించట్లేదు. ఒకప్పుడు టీవీ ఆన్ చేస్తే ప్రతి ఛానెల్ లో ఏదో ఒక ప్రోగ్రాం తో కనిపించే ప్రదీప్ ని స్మాల్ స్క్రీన్ ఆడియన్స్ మిస్ అవుతున్నారని చెప్పొచ్చు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**